కరీంనగర్ వార్త

గురువారం 24, నవంబర్ 2022 | 16 పేజీలు


## వైభవంగా అనంత దీపోత్సవం



16లో...




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటిఆర్ తెలంగాణలో పార్టీని ఏకతాటిపై నడిపించాలని, రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలలో పాలకవర్గాలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. పారదర్శకంగా పరిపాలన చేస్తూ, సంక్షేమ పథకాలను ప్రజలదరికీ చేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని పదే పదే చెపుతున్న విషయం అందరికీ తెలిసిందే. కాని జగిత్యాల మున్సిపల్‌లో మున్సిపల్ చైర్మన్ అధికార పార్టీ కౌన్సిలర్లతో సమన్వయంతో లేకుండా ఓ నలుగురితోనే ఉంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

# మున్సిపల్‌లో మొదలైన ముసలం

- ఒక వర్గానికే కొమ్ముకాస్తున్న చైర్మన్
- వర్గాలుగా విడిపోతున్న కౌన్సిలర్లు
- అధికార పార్టీ కౌన్సిలర్లలో లోపించిన సమన్వయం
- గ్రూపులుగా విడిపోతున్న వైనం
- అధికార పార్టీ కౌన్సిలర్ చైర్మన్‌పై కమీషనర్‌కు ఫిర్యాదు
- కౌన్సిలర్లను సమన్వయ పరచడంలో చైర్మన్ విఫలం
- ఎమ్మెల్యే సంజయ్ సమన్వయం చేయాలని కౌన్సిలర్ల వేడుకోలు

2లో..



## కాగిత రహిత అంగన్వాడి కేంద్రాలు..

# అంతా చరవాణిల్లోనే




జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి టీచర్లకు శిక్షణ

2వ పేజీలో...

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో డిజిటల్ వైపు మార్పులు తీసుకొస్తుంది. అంగన్వాడి టీచర్లు ఇన్నాళ్లు రికార్డులను చేతితో రాస్తున్నారు. ఇకపై వారికి అంతా చరవాణుల్లోనే నమోదు చేయాల్సి ఉంటుంది. శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గతంలో టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందించారు. ప్రస్తుతం వాటిలోనే ఎన్‌హెచ్‌టిఎస్ (న్యూట్రిషనల్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం) యాప్‌లను ఇన్స్టాల్ చేయించి జిల్లా వ్యాప్తంగా టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. రానున్న రోజుల్లో అన్ని మండలాల వారికి శిక్షణ పూర్తిచేశామన్నారు. ఇక నుండి పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు

# అడుగులు వేయాలి

- వ్యాపారవేత్తగా ఎదగాలనుకునే వారికి పిఎంఈజిపి వరం

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్




**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని, యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు అడుగులు వేయ్యాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ అన్నారు.

16లో...

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా

# పూర్తి చేయాలి

- పుట్‌పాత్‌ల నిర్మాణం కోసం టెండర్‌లు పిలవాలి
- దేవాలయంలో వసతులను మెరుగుపర్చాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 23, ప్రబాతవార్త:** వేములవాడ పట్టణంలో ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వేములవాడ పట్టణ అభివృద్ధి, ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వసతులను మెరుగుపర్చాలని ఆలయ నిర్వహణాధికారి కృష్ణప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌లను ఆదేశించారు. టాయిలెట్లు, క్యూలైన్‌లు, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు తదితర వాటిని ఉపయోగంలోకి వచ్చేలా మరమ్మతులు చేపట్టలన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

2లో..



# కాగిత రహిత అంగన్వాడి కేంద్రాలు... అంత చరవాణీల్లోనే

మొదటి పేజీ తరువాయి...

దాంతో అంతర్జాల కనెక్షన్ ఉండే ఆ చరవాణుల్లో నమోదు చేసిన రికార్డుల వివరాలను పై అధికారులు ఒక్క క్లిక్‌తో తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి కాగిత రహితంగా మారనున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ జరుగుతోంది. సిరిసిల్లలో 367 సెంటర్లు, వేములవాడలో 220 సెంటర్లు ఉన్నాయి. అంగన్వాడీ సెంటర్లకు వచ్చే చిన్నారులకు ప్రభుత్వం ప్రతిరోజు ఉడకబెట్టిన గుడ్లు, పాలు, బాలామృతం, మురుకులతో పాటు అన్నం, పప్పుతో కూడిన పోషకాహారం అందజేస్తున్నారు. బాలింతలకు గర్బిణీలకు నెలకు 30 గుడ్లు ఉడకబెట్టినవి, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు 16 గుడ్లు, కేంద్రాలకు వచ్చే వారికి రోజు ఒక గుడ్డు అందించాల్సి ఉంటుంది. కానీ పూర్తిస్థాయిలో అందడం లేదు. కేంద్రాలకు వచ్చి భోజనం చేస్తున్న మహిళల సంఖ్య తక్కువగా ఉంటుంది. చిన్నారులు తక్కువగా ఉన్నా ఎక్కువగా చూపిస్తున్నారు. సరుకులు పక్కదారి పట్టిస్తున్నారు. ఇలా అనేక ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలో కేంద్రాలకు సంబంధించిన సరుకుల పూర్తి వివరాలతో పాటు చిన్నారులు గర్బిణీలు, బాలింతల వివరాలన్నీ ఒకే సెల్‌ఫోన్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉండడంతో పారదర్శకతతో ఇకనుండి ఉండనుందని అధికారులు భావిస్తున్నారు.

**డిజిటల్ యాప్ ఉపయోగం...:** పోషణ ట్రాకర్ ద్వారా వివరాల నమోదు చేపడుతున్నప్పటికీ అంగన్వాడీ టీచర్లకు ప్రతిరోజు యాప్ అప్డేట్ అవడంతో డిజిటల్ తిప్పలు తప్పడం లేదు. ఇలా రికార్డులను ప్రతిరోజు రాసే వీలు లేకుండా నేరుగా ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. అంగన్వాడీ



విధులు, నిర్వహణ, పర్యవేక్షణకు సంబంధించిన వివరాలు ప్రతిరోజు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి. టీచర్ల హాజరు, చిన్నారుల ఎదుగుదల, పర్యవేక్షణ, గర్బిణీలు, బాలింతలు, ఆహార నిల్వల వివరాలు, టీకాల పంపిణీ పర్యవేక్షణ అంశాలను నిక్షిప్తం టీచర్లు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా చిన్నారుల ఎత్తు, బరువు ప్రతినెలా ఎలా పెరుగుతుందో ఎంత ఆహారం పిల్లలకు ఇవ్వాలి అనే విషయం సులభంగా తెలుస్తాయి. ఈ విషయమై ఐసిడిఎస్ అధికారి అలేఖ్య మాట్లాడుతూ ఎన్‌హెచ్‌టిఎస్, పోషణ ట్రాక్ యాప్ వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లకు ఎస్ఎస్‌పి పోషణ లోపం శిక్షణ ఇస్తున్నామన్నారు. యాప్ ద్వారా కేంద్రాల నిర్వహణతో పాటు అందించే సేవల విషయాలలో పారదర్శకత ఉంటుందన్నారు.

# మున్సిపల్‌లో మొదలైన ముసలం

మొదటి పేజీ తరువాయి...

చైర్మన్ కౌన్సిలర్ల మధ్య భేదాభిప్రాయలు, కోన్ని వార్డులలో అభివృద్ధి కుంటు పడిందని,కొందరు కౌన్సిలర్లు గ్రూపులుగా విడి పోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.అందులో భాగంగానే పట్టణంలోని 2వ వార్డులో ఓ డ్రైనేజి విషయంలో ఓ కౌన్సిలర్ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్‌కు పిర్యాదు చేయగా చైర్మన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఫోన్‌చేసి ఆ డ్రైనేజి పనులు ఆపాలని తెలిపినట్లు సమాచారం.దీంతో ఇన్స్పెక్టర్ కాంట్రాక్టర్‌కు ఫోన్ చేసి డ్రైనేజి నిర్మాణ పనులు ఆపాలని తెలిపాడు.ఆ పనులు ఆగిపోవడంతో విషయం తెలుసుకున్న 2వ వార్డు కౌన్సిలర్ బద్దం లతజగన్‌మోహన్‌రెడ్డి బుధవారం మున్సిపల్ కమీషనర్ గంగాధర్‌కు పిర్యాదు చేశారు.వార్డులో డ్రైనేజి నిర్మాణ పనులు నడుస్తుండగా ఓ కౌన్సిలర్,కొందరు నాయకులు చెప్పిన మాటలు విని పనులు నిలిపివేయడం ఏమిటని వెంటనే పనులు ప్రారంభించకపోతే గురువారం ఉదయం వార్డు ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో జగిత్యాల మున్సిపల్‌లో ముసలం మోదలైందని పలువురు పేర్కొనగా,జగిత్యాల టిఆర్ఎస్ పార్టీలో ఆందోళన మొదలైందని చెప్పవచ్చు.ఇంతే కాకుండా గత కొంత కాలంగానే చైర్మన్ కౌన్సిలర్లతో సక్రమంగా, సమన్వయంతో కలుపుకొనిపోవడం లేదని,మున్సిపల్ ఛాంబర్‌లోకి అధికార పార్టీ కౌన్సిలర్లే సక్రమంగా వెళ్లరని,వెళ్లి అభివృద్ధి పనుల విషయం మాట్లాడి, చేయాలని చెప్పిన అవి కావడంలేదని,పలువురు కౌన్సిలర్లే ఆరోపిస్తున్నారు. వార్డులలో వార్డు ప్రజలతోనే సంబంధాలు పెట్టుకోవడంతో వార్డులలో మాకు గౌరవం లేకుండా పోతుందని,మాకు తెలియకుండానే ప్రతి చిన్న విషయానికి వార్డులలో జోక్యం చేసుకుంటున్నారని పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. అధికార పార్టీ కౌన్సిలర్లే ఇంత ఇబ్బందులు పడుతుంటే ప్రతిపక్షపార్టీల కౌన్సిలర్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని అధికార పార్టీ కౌన్సిలర్లే ఆరోపిస్తున్నారు.జగిత్యాల మున్సిపల్‌లో 48 వార్డులు ఉండగా 6 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, 3 మంది బిజెపి కౌన్సిలర్లు, 1 కరు ఎంఐఎం, కాగా మిగత 6 స్వతంత్రులుగా గెలువగా వారు కూడ టిఆర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తున్నారు.కాగా 38 మంది కౌన్సిలర్లు టిఆర్ఎస్ వైపు ఉన్నారు. కాగా వీరి మద్య ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి, నిర్మాణాలు, ఆసుపత్రి ప్రారంభోత్సవాలు, భూసంబందిత విషయాలతో పాలు తదితర విషయాలలో ఆయా వార్డు కౌన్సిలర్లతోని



సంబందాలు లేకుండానే చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోంటుందని ఆయా వార్డుల కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఏ విషయమైన చైర్మన్‌తో ఉండే ఆ నలుగురికే తెలుస్తున్నాయని,వారే వెంట ఉండి అన్ని విషయాలు చెప్పుతూ వారే అన్ని విషయాలలో చక్రం తిప్పుతున్నారని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే జగిత్యాల మున్సిపల్‌కు కమిషనర్లు వచ్చి రాగానే వారితో అనేక విషయాలలో విభేదాలు పెట్టుకోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడడమే కాకుండా టిఆర్ఎస్ పార్టీ పరువు కూడ పోతుందని కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. కొన్ని నెలల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల మున్సిపల్‌కు క్యాన్సర్ వచ్చిందని అన్న విషయం అందరికి తెలిసిందే.గతంలోనే కార్మికుల విషయం లో, టెండర్ల విషయంలో,ఒప్పంద ఉద్యోగుల విషయంలో, కార్మికులకు ఇక్రిమెంట్లు, బట్టలు,సబ్బుల విషయంలో,అటోలకు, ట్రాక్టర్లకు ఇతర వాహనాలకు డిజిల్ విషయంలో ఇలా అనేక విషయాలలో అనేక ఆరోపణలు ఎదుర్కోనగా నేడు అధికార పార్టీ కౌన్సిలరే చైర్మన్ పై కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో మున్సిపల్లో ఎం జరుగుతుంతో ప్రతి ఒక్కరికి అర్థమౌతుందని ఆయా వార్డుల కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. ఇట్టి విషయాలు ఎమ్మెల్యేకు చెప్పినప్పటికి నేను ఏమి చేయాలని అంటున్నాడు తప్ప ఈ సమస్యకు పరిష్కారం ఏమిటని ఇప్పటికి పరిష్కరించకపోవడం భాదేస్తుందని పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ జగిత్యాల మున్సిపల్ పై ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల మధ్యఉన్న సమస్యను పరిష్కరించి, సమన్వయం చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి సహకరించాలని పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు.

# అభివృద్ధి పనులను నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

శామకుంటలోని వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఎలివేషన్ పనులను ఎట్టి పరిస్థితుల్లోను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని వీదుల్లో తడి, పొడి, హనికర చెత్త వేయడానికి చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. 2 కోట్ల 37 లక్షల రూపాయలతో కోరుట్ల బస్టాండ్ నుంచి మల్లారం జంక్షన్ వరకు, కోరుట్ల బస్టాండ్ నుంచి బీమేశ్వర గార్డెన్ వరకు పుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు పిలువాలని తెలిపారు. మూలవాడు బ్రిడ్జి మీద టూరిజం శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. మూలవాగు బండ్ నిర్మాణ పనుల పురోగతిని నీటి పారుదల శాఖ డివిజన్ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకుని వేగవంతం చేయలన్నారు. ఆర్అండిబి, ఇరిగేషన్, మున్సిపల్ విభాగాలు సంయుక్తంగా మూలవాగు బండ్ మీద గ్రీనరీ డెవలప్ చేయలన్నారు. పట్టణంలో ప్రగతిలో ఉన్న జంక్షన్‌లు, బ్రిడ్జలు, కల్వర్టుల నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేయాలని, డివైడర్‌ల మధ్యలో ప్లాంటేషన్ చేయాలని ఆర్అండ్‌బి ఈఈ కిషన్‌రావును ఆదేశించారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో బాగంగా పాఠశాలల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్ పెర్కోన్నారు. మున్సిపల్ పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్‌లో బాగంగా నాటిన మొక్కలు చనిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఆర్అండ్‌బి ఈఈ కిషన్‌రావు, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, మున్సిపల్ కమిషనర్ సంపత్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, విటిఏడిఏ ఎస్టేట్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన రైలుపట్టా.. తప్పిన పెనుప్రమాదం





**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 23 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో డౌన్‌కు వెళ్లే దారిలో రైలుపట్టా విరిగింది. బుధవారం ఉదయం డౌన్‌లో విధులు నిర్వహిస్తున్న కీ మెన్ శ్యామ్ విరిగిన రైలుపట్టాను గమనించి వెంటనే పై అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు రైళ్లరాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా మరమ్మతులు చేశారు. పట్టా మరమ్మతులు అనంతరం రైళ్ల రాకపోకలు యధావిధిగా కొనసాగాయి. పట్టా విరిగి మరమ్మతులు చేయడంతో స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవాల్సిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైలు పదినిముషాలు ఆలస్యంగా చేరుకుంది. పట్టా విరిగిన విషయాన్ని గమనించి సరైన సమయంలో రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చి పెనుప్రమాదం జరగకుండా చూసిన కీ మెన్ శ్యామ్‌ను రైల్వే అధికారులు, స్థానికులు అభినందించారు.

# దివ్యాంగులు ఆటలలో ప్రతిభను కనబర్చాలి

## జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య



**ములుగు టౌన్, నవంబర్ 23, ప్రభాతవార్త**

దివ్యాంగులు ఆటలలో ప్రతిభను కనబర్చాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా సంక్షేమ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వివిధ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగులకు నిర్వహిస్తున్న క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూనియర్, సీనియర్ స్థాయిల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలానికి ఒకరి చొప్పున దళితబంధు పథకంలో తొమ్మిది మందిని ఎంపిక చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరమణ చారి, దివ్యాంగ సంఘాల నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, మంచోజు చంద్రమౌళి,పొన్నం సంతోష్,మహిళా దివ్యాంగులు కోమల,విఘ్నేశ్వరి పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులతో పూర్వ వైభవం

**మామునూర్ నవంబర్ 23ప్రభాతవార్త:**

కార్మికుల కర్షకుల అభ్యున్నతి కొరకే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖిలా వరంగల్ మండల శాఖ అధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కల్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీయ శిక్షణ తరగతులతో పూర్వ వైభవం వస్తుందని కమ్యూనిస్టు పార్టీ నాయకులకు స్థితిగతుల పైన అవగాహన కల్పించేందుకే రాజకీయ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని ఆమన తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు నాయకులకు కార్యకర్తలు తప్పని సరిగా హజరు కావాలని అనుభవజ్ఞులైన ప్రొఫెసర్ల తో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్క్సిజం దేశ ఆర్థిక వ్యవస్థ పైన పాలకులు ఏవిధంగా విధానాలు అవలంబిస్తూన్నారనే అంశాలపై ఈ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి. మేకల రవి, మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎస్కె బాసూమియా, నాయకులు పనాస ప్రసాద్, గన్నారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పెన్షనర్స్ తరపున డిమాండ్ చేశారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని ప్రధాన మంత్రి మోదీని కోరుతూ చేపట్టిన ప్రజాప్రతి నిధులతో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ప్రధానమంత్రి మోడీకి ప్రత్యేక లేఖతో పాటు పోస్టకార్డు రాసి పెన్షనర్లని ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షుడు పిసి.హన్మంత రెడ్డి, ఉపాధ్యాక్షులు వి.ప్రకాష్, ఎండి.యాకూబ్, పి.అశోక్‌రావు, ఆర్గనైజింగ్ కార్య దర్శులు సత్య నారాయణ, బోబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మల్యాల్ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు కొక్కుల నారాయణ, రాచకొండ శ్రీనివాస్, భీమయ్య, యూసుఫ్, హన్మండ్లు, మధు సూదన్ రావు, గంగారెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు తోట మల్లికార్జున్,కూసరి అనిల్‌కుమార్, పంబాల రాంకుమార్, జగిత్యాల నియోజక వర్గంలోని వివిధ మండలాల ప్రజాప్ర తినిధులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిది

*చొప్పదండి ప్రభాతవార్త:*



పేదవారికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈమేరకు బూర్గుపల్లిలోని తన నివాసంలో చొప్పదండిమండలానికి చెందిన 10 మంది లబ్దిదారులకు 541500 సిఎమ్ ఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసి మాట్లాడారు. నిరుపేదలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వారిని అదుకునేందుకు ముఖ్యమంత్రి సహయనిధి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్ను శ్రీనివాస్ రెడ్డి, భక్తు కుమార్, గసికంటి కుమార్, పోతు రాజేందర్, తొట్ల తిరపతి, ఆశోద రాజయ్య, ముద్దం కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

*రామడుగు ప్రభాతవార్త:*



ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో అండర్-15 బాల బాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు ట్రయల్స్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలోబుధవారం నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలను గ్రామ సర్పంచ్ పంజాల ప్రమీల ఎస్సై అంజయ్య కలిసి ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడా పోటీలలో ఎంపికైన జిల్లా క్రీడాకారులు వచ్చే నెల 3 నుండి 5 వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గోంటారని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. సెలక్షన్ ట్రయల్స్‌లో కరీంనగర్, రామడుగు, చింతకుంట, సిరిసిల్ల, గుల్లకోట, జగిత్యాల, అంబారిపేట, గోపాల్‌రావుపేట, చెగ్యాం, బీమరం, చొప్పదండి, మంథని, గంగాధర, శ్రీరాములపల్లి,ముస్తాబాద్, ముదుంపూర్, పెద్దపల్లి, బెజ్జంకి, సుల్తానాబాద్, కొత్తపల్లి, ఎలగందుల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు పాల్గోన్నట్లు నిర్వహకులు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పిఈటీ కోచ్‌లు సీనియర్ క్రీడాకారులు పాల్గోన్నారు.

## డిసెంబర్ 3న సైనిక్ స్కూల్‌లో జిల్లా స్థాయి ఎగ్జిబిషన్

*చొప్పదండి ప్రభాతవార్త:*

జవహర్‌లాల్ నెహ్రూ నెషనల్ సైన్స్ మ్యాథమెటిక్స్ ఎన్విరాన్‌మెంట్ ఇన్‌స్పైర్ 2021-22 జిల్లా స్థాయి ఎగ్జిబిషన్‌ను డిసెంబర్ 3 నుండి 5 వరకు మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇన్‌స్పైర్ 2021-22లో ఎంపిక చేయబడిన ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శనకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ, స్థానిక, ఆశ్రమ, కెజిబివి, గురుకుల, ఎయిడెడ్,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. మండలవిద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వారి పరిధిలోని పాఠశాలలకు సమాచారాన్ని అందించాలని కోరారు. సైన్స్ ఎగ్జిబిషన్‌కు సైన్స్, గణిత ఉపాధ్యాయులు ప్రదర్శనను తీసుకుని రావాలని కోరారు. మరిన్ని వివరాలకు డిఎస్ఒ 9849465546 నెంబరును సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఔదర్యం

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుమ్లాపూర్‌లోని యూపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఔదర్యం చాటుకున్నారు. ఈ మేరకు అదేప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బెల్ట్‌లను విద్య సామాగ్రిని అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తల్లిదండ్రులకు గుర్తింపును గడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, గద్దె తిరుమల్, పాలమాకుల వెంకటేష్, ఆమనగంటి తిరుపతి, బిసవేణి పర్శరాములు, వనపర్తి అనిల్, ఆకుల కృష్ణ, పెరుమండ్ల మహేష్, కొడాలి శివ, బొడిగే కనుకయ్య, రామడుగు ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్, అమిరిశెట్టి ప్రశాంత్, రామ్‌లక్ష్మణ్, కోట అరుణ్ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గోన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం ఎదుట సర్పంచ్‌ల నిరసన

*వెల్గటూర్,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీలకు నిధులు,గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలంటూ పలువురు గ్రామ సర్పంచులు కొమ్ము రాంబాబు,కొంగల జగదీశ్వర్‌రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఆందోళన చెందుతున్నారని,అప్పులు చేసి పనులు చేస్తే నెలలు గడుస్తున్నా రావడం లేదంటూ వాపోయారు.చేసిన బాకీలకు వడ్డీలు పెరిగి చాలామంది సర్పంచ్లు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

## నేరాలు-దారుణాలు



### తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీకి పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

*ప్రభాత వార్త ఇల్లంతకుంట*



ఇల్లంత కుంట మండలంలోని తహసీల్దార్ కార్యలయంలో బుదవారం రోజున ఏసీబీ అదికారులకు జూనియర్ అసిస్టెంట్ రాధకిషన్ తాళ్లపల్లి గ్రామం బోంగోని అంజయ్య గౌడ్ డెత్ గురించి పలు మార్ల తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగాడు ఇక్కడ డబ్బులు ఇస్తెనే పని అవుద్ది లేకుంటే కాదు అని జూనియర్ అసిస్టేంట్ రాధా కిషన్ అనంతో ఏసీబీ అదికారులను ఆశ్రయించాడు డెత్ సర్టిఫికెట్ గురించి లంచం తీసుకంటుండగా పటుకున్నా ఏసీబీ డిఎస్పీ భద్రయ్య ఎస్సై తిరుపతి రవిందర్ పటుకున్నారు

### తల్లీ తండ్రిని కోలోయి అనాధగా మారిన బాలుడు

*ప్రభాత వార్త ఇల్లంతకుంట*

ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామం లో విషాదం చోటు



చేసుకుంది తండ్రి కుశాల కనుకయ్య తల్లి కుశాల భాగ్యలక్ష్మీ వీళ్లకు ఒక కుమరుడు కరన్ చిన్న తనంలోనే తల్లీని కోల్పోయడు తండ్రి కులి పనిచేస్తు కుమారున్ని చదువుపిస్తు జీవనం సాగించాడు ఇంతలోనే అనారోగ్యం పాలైన తండ్రి ని కుమారుడు హస్పిటలో చేర్పించాడు లక్షలు కర్చుచేసిన తండ్రిని దక్కించుకోలేకపోయడు తల్లీ తండ్రి కోల్పోయి అనాధగా మరిన ఆబ్బాయిని చూస్తూ గ్రామ ప్రజలు చలించి పోయరు ఈ లాంటి కుటుంబాని గ్రామ ప్రజలు కోరుతున్నారు వోరగంటి ఆనంద్ యువసెన నాయకులు 5000రూపాయలు సహయం చేసారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ కార్యకర్తలు స్తానిక ప్రజాప్రతినిధులు వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గోన్నారు

## నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**విద్యలో కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తాం**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ**

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నలంద డిగ్రీ,వైష్ణవి కళాశాలలో నూతన విద్య విధానముపై సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ,మాట్లాడుతూ నూతన విద్యా విధానం ఎన్ఈపి నీ వెనక్కి తీసుకోవాలని అన్నారు.దేశంలో విద్యా వ్యతిరేక విధానాలను ప్రవేశపెట్టే విధంగా ఈ న్యూ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్స్‌లో రూపొందించబడిందని విద్యని కాషాయకరణ చేయడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పాలసీని ఆపివేయాలని వారు అన్నారు.విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని,తరగతి గదిలో అసమానతలు లేని విద్యను ప్రభుత్వాలు ఏర్పరచాలని అన్నారు. జాతీయ విద్యా విధానంను వ్యతిరేకించాలని అన్నారు.ఈ కేంద్ర ప్రభుత్వం మీద విద్యార్థులంతా ముక్తకంఠంతో బలమైన పోరాటాలు చేయాలని పిలువునిచ్చారు.ఈ విద్యా విధానంను వెనక్కి తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు మనీష , నాయకులు ఈషా,స్నేహశ్రీ, మౌనిక, సుష్మ,అనిల్,రమేష్, పాల్గొన్నారు.

# రక్తదానం ప్రతి విద్యార్థిని బాధ్యత-జేఎన్‌టీయూ ప్రిన్స్‌పాల్

రామగిరి, నవంబర్23, ప్రభాతవార్త

రక్తదానం ప్రతి విద్యార్థిని బాధ్యతని రామగిరి మండలంలోని మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సెంటినరికాలనీలో గల మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ శిబిరంను ప్రారంభించారు. కాగా ఈ శిబిరంకు భారీ స్పందన లభించగా మొత్తం 152మంది విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్ని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఒకరు




రక్తదానం చేయడం వల్ల రక్తం అవసరమై ఆపదలో ఉన్న ముగ్గురిని ఉన్న ఆదుకున్న వారైతారని అన్నారు. తల సేమియా, గర్భిణీ స్త్రీలకు, వివిధ ప్రమాదాల్లో రక్తం అవసరంగా ఉన్నవారిని అదుకున్నవారైతారని అన్నారు. రక్తందానం చేయడం వల్ల చేసివారు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఆపదలో ఉన్న పలువురిని కాపీడిన వారైతారని ప్రిన్స్‌పాల్ అన్నారు. అనంతరం రక్తదానం చేసి విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నుంచి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్స్‌పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఆర్.దుర్గారావు, రవికుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధిపతి రాజనర్సయ్య, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారులు ప్రజ్వల, హనుమంతరావు, తదితరులున్నారు.

## బ్యాండ్మింటన్ టోర్నీ విజయవంతం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త



నవంబర్ 26, 27వ తేదీల్లో స్థానిక భీమునిదుబ్బలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే ఉత్తర తెలంగాణ స్థాయి బ్యాండ్మింటన్ టోర్నీని విజయవంతం చేయాలని రైల్వే వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గుంటుక చంద్రప్రకాష్, అధ్యక్షుడు పడాల నారాయణగౌడ్, ఆర్ఎస్.రావులు తెలిపారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు రోజుల పాటూ నిర్వహించే ఈ పోటీలకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనున్నారని, ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అల్లె సహదేవ్, కటుకం జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు, సత్యపాల్, పోతుగంటి శ్రీనివాస్, సతీష్‌రావు, తిరుమల్, రాజరెడ్డి, మురళి, నరేష్, ప్రదీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ధేశించిన రక్షణతో లక్ష్యాలను సాధించాలి-డీఎన్ ప్రసాద్

రామగిరి, నవంబర్23, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను రక్షణలతో సాధించాలని సంస్థ అడ్వైజర్ మైనింగ్ డిఎన్ ప్రసాద్, జీఎం మార్కెటింగ్ సూర్యనారాణలు బుధవారం సూచించారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి సంస్థ అడ్వైజర్ మైనింగ్ డిఎన్ ప్రసాద్, జీఎం మార్కెటింగ్ సూర్యనారాణలు సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీయంలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంను నిర్వహించారు. కాగా ఈ సమావేశంలో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడానికి ఇంకా నాలుగు నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఈ క్రమంలో కలిసికట్టుగా ప్రత్యేక ప్రణాళికలతో వేగవంతంగా రక్షణతో బొగ్గు ఉత్పత్తిని లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకొవడంకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలు జీయం తన్నీరు వెంకటేశ్వరరావు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ3 ఏరియా నుంచి ఓసిపి1 పిఓ ఎన్.రాధాకృష్ణ, ఐఈడి డిజియం చంద్రశేఖర్, తదితరులున్నారు.

## ధాన్యం తూకంలో తేడాలున్నాయంటూ రైతుల ఆందోళన

### విచారణ జరిపిస్తామని ప్యాక్స్ చైర్మన్ హామీతో విరమణ

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రంలోని తూకం కాంటాలో తేడాలు ఉన్నాయంటు రైతులు బుధవారం రోజున ఆందోళనకు దిగారు. అయితే ఈ కొనుగోలు కేంద్రంలో మూడు ఎలక్ట్రానిట్ కాంటల ద్వారా ధాన్యంను తూకం వేస్తున్నారు. ఇట్టి మూడు కాంటాల్లో ధాన్యం వేసి తూకం చూస్తే మూడింట్లో మూడు రకాల తూకాలు వస్తున్నాయని సెంటర్ నిర్వాహకులకు, రెవెన్యు కార్యాలయానికి రైతులు ఫిర్యాధు చేశారు. ఫిర్యాధు తెలుసుకొని కేంద్రానికి వచ్చిన సింగిల్ విండో సీఈఓ కాటం నర్సయ్య, డిప్యుటీ తహశీల్దార్ రవికుమార్, ఆర్ఐ పూదరి రాజులు రైతుల సమస్య తెలుసుకొని ఎలక్ట్రానిక్ కాంటలను తనిఖీ చేయగా, మూడు కాంటాలు మూడు రకాల తూకాలను ఇస్తున్నట్లుగా పరిశీలించారు. ఇట్ట సమస్యపై డిప్యుటీ తహశీల్దార్ రవికుమార్ ఫోన్‌లో సింగిల్‌విండో చైర్మన్‌ను సంప్రదించగా తాను ఎలక్ట్రానిక్ కాంటాల



పనితీరుపై విచారణ చేయిస్తానని, వాటి స్థానంలో వెంటనే కొత్త ఎలక్ట్రానిక్ కాంటాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమింప జేసినట్లు డిప్యుటీ తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తలెత్తే సమస్యలను రైతులు తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, నాయకులు పూదరి వేణు, రైతులు పెసరి రాజేశం, ముప్పిడి దేవెందర్‌రెడ్డి, సాంబారి బాబు, కయ్యం సారంగం, బరిగెల సదానందం, మర్రి రాజ్‌కుమార్, సింగిల్‌విండో సిబ్బంది లింగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాల్లోని రైతులు కూడా తూకం వేసే పద్దతుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.

## బల్దియా చైర్‌పర్సన్‌పై అధికార పార్టీ కౌన్సిలర్ ఫిర్యాదు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ బల్దియా చైర్‌పర్సన్ భోగ శ్రావణిపై బల్దియా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన అధికార పార్టీకి చెందిన 2వ వార్డు కౌన్సిలర్ బద్దం లతజగన్ ఫిర్యాదు చేశారు.స్థానిక 2వ వార్డులో డ్రైనేజి పనులు నడుస్తుండగా ఆపించారంటూ



బల్దియా చైర్‌పర్సన్‌పై టిఆర్ఎస్ కౌన్సిలర్ లత ఆరోపణతో టిఆర్ఎస్ పార్టీలో అయోమయం పడేసింది. వెంటనే పనులను ప్రారంభించకపోతే గురువారం ఉదయం వార్డు ప్రజలతో బల్దియా కార్యాలయం ముందు ఆంధోళన చేస్తామని బల్దియా కమిషనర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు.

కోరుట్ల వార్త

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారునికి ద్యావనపెల్లి రమేష్ కు 60వేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలింగారెడ్డి,ఉపసర్పంచ్ ముస్తఫా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## యోగ మందిర్, సేవాభవన్లను పరిశీలన

రామగిరి, నవంబర్23, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ పరిధిలోని యోగ మందిర్, సేవాభవన్లను జీయం తన్నీరు వెంకటేశ్వరరావు ఆదేశాలతో సివిల్ యస్ఈ పద్మరాజు బుధవారం పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేని సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలో ఉన్న యోగ మందిర్, సేవాభవన్లను కార్మికుల అవసరాల (కల్పించాల్సిన వసతుల) దృష్ట్యా చేయించాల్సి పనులను పరిశీలించి నమోదు చేసుకున్నారు. అదే విధంగా డిసెంబర్ 6,7తేదిల్లో జరుగనున్న కంపెనీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడంకు, అందులో భాగంగా కనీస అవసరాల కల్పనలో దృష్ట్యా చేయాల్సిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, నాగేశ్వర్ రావు, డివైపిఎం కావూరి మారుతిలున్నారు.

## సౌందర్యలహరి బృందంచే సామూహిక పారాయణం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



సౌందర్యలహరి మహిళ బృందం జగిత్యాల బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో బుధవారం సాయంత్రం సౌందర్య లహరి సామూహిక పారాయణం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు నాడు ఏదైనా ఒక గుడిలో సామూహిక పారాయణం నిర్వహిస్తున్నామని అన్నారు.జగద్గురు ఆదిశంకరాచార్య విరచితమైన సౌందర్యలహరి పారాయణం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆది శంకరాచార్యులు వాక్కును సార్ధకం చేసుకోవడానికి గాను మహిళలమంతా సామూహికంగా ప్రతి అమావాస్యనాడు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.అనంతరం ఉసిరికాయ చెట్టు కింద దీపాలు వెలిగించి మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సౌందర్యలహరి బృందం సభ్యులు గంప రజిని,నార్ల రజిని,పాత రాధా,సామ పద్మ,మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ఫకీర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఫకీర్ సంఘం సభ్యుల వినతి**

**శాసనమండలిలో ఫకీర్ల సమస్యను లేవనెత్తుతానని హామీ ఇచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రాష్ట్రం ప్రభుత్వం ఫకీర్ల జీవనోపాధికి ఆర్థిక తోడ్పా టును అందించాలని మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శాసన మండలిలో తమ సమస్యలు లేవనెత్తి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఫకీర్ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మా నించారు. తమ జీవనోపాధికి మోపెడ్లు అంద జేయాలని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు ఫకిర్లకు వర్తింపజేసేలా కృషి చేయాలని జీవన్‌రెడ్డి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో ఫకీర్ల సమస్యను లేవనెత్తుతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా పరంగా, సామా జికంగా వెనకబడిన సామాజిక వర్గం ఫకీర్లను, వీరికి ఆర్థిక తోడ్పాటు అందించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ముస్లిం ఫకీర్ బీసిఈ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలీం, నాయకులు మసూద్ అలీం ,ప్రక్రిద్దీన్, హమీద్, యాకూబ్, ఖాశీం, జైనుద్దిన్, లతీఫ్, బాబుమియాలు పాల్గొన్నారు.

## ఎస్‌టియు మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా కవిత

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా మహిళా విభాగం కన్వీనర్‌గా ఎం.కవితను నియమించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్ బుధవారం నియామక పత్రం అందజేశారు. కోరుట్ల మండలం మోహన్రావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కవిత మాట్లాడుతూ సంఘ మహిళా విభాగం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య, మండల శాఖ అధ్యక్షులు శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నల్లసాయికుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## గొర్రెల పెంపకదారుల సహకార సంఘ అధ్యక్షుడిగా మర్రి రాజు

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులుగా మర్రి రాజు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. వీరు మాట్లాడుతూ ప్రధానకార్యదర్శిగా మర్రి అయిలయ్య, డైరెక్టర్లుగా లెంకల మహేష్, బండ రాజ్‌కుమార్, లెంకల నవీన్, బూస అయిలయ్య, బూస సతీష్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండోసారి తనకు అధ్యక్ష పదవి, హోదా కల్పించిన యాదవ కులస్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ, యాదవులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, యాదవులకు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గొర్రెల పెంపక వృత్తిని వృద్ధి చేసుకోవాలని యాదవ కులస్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూస చంద్రయ్య, తేలు బాలయ్య, మర్రి రాజ్‌కుమార్, మర్రి రమేష్, బూస సంపత్, మర్రి చిన్నరవి, లెంకల అశోక్, కుంచం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్‌వోపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**టీజివో నాయకులు జిల్లా కలెక్టర్ రవికి వినతి**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎఫ్ఆర్ఓ శ్రీనివాస రావుపై దారుణంగా హత్య చేసిన ఘటనను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం టీజీవో, ఉద్యోగ జేఎసీ ఖండించారు. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కలెక్టరేట్‌లో నిరసన కార్యక్రమం అనంతరం మరణించిన ఎఫ్ఆర్ఓకు నివాళులు నిర్వహించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ రవికి వినతిపత్రం అందజేసి హత్య చేసిన వారినీ శిక్షించాలని, ఎఫ్ఆర్ఓ కుటుంబాన్ని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవో సంఘం జిల్లా అధ్యక్షులు గంగుల సంతోష్‌కుమార్, టీఎన్జీవో సంఘ అధ్యక్షులు భోగ శశిధర్, జిల్లా ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వర రావు, టీజీవో కార్యదర్శి మామిడి రమేష్, అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి రవిబాబు, నాయకులు విష్ణు, గణేష్, నాగార్జున, కాళీ చరణ్, డా.బద్దం రాజేంధర్‌రెడ్డి, ఫారెస్ట్ అధికారులు శ్రీనాథ్, రవికుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జిల్లా ఎస్పీ సింధుశర్మ గారి ఆదేశాల మేరకు బుధవారం నలంద హైస్కూల్, జగిత్యాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థి నులకు అవ గాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్బంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీటిం ప్రత్యేకంగా పని చేస్తుందన్నారు. అదే విధంగా షీటీం పనివిధానం. 1. సేఫ్టీ అండ్ సెక్యూ రిటీ ఆఫ్ ఉమెన్, 2. న్యాచుర్ ఆఫ్ హరాస్‌మెంట్, 3. హౌటు అప్రోచ్ షీటిం, 4. ఉమెన్ ట్రాఫికిక్, 5. గుడ్ టచ్ ఆండ్ బ్యాడ్ టచ్, 6. చిల్డ్ మ్యారేజ్, 7. డయల్ 100 ఇన్ ఎమర్జెన్సీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీమ్, ఎఎస్సై వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా 95వ జన్మదిన వేడుకలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని కల్లూర్‌రోడ్ ప్రాంతంలోని సత్యసాయిబాబా మందిరంలో సత్యసాయిబాబా 95వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టి, వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో బీజేపీ నాయకులు జెఎన్.వెంకట్, సునీతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, మందిర నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుక సదాశివ్, బింగి వెంకటేష్, మొలమూరి రాజమురళి, మాడవేని నరేష్, కార్యకర్_తలు పాల్గొన్నారు.

మేడిపల్లిలో...

మేడిపల్లి : మండలంలోని దేశాయిపేట్ గ్రామం నుండి భీమారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కాలినడకన వెళ్తున్న విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నాడి జలపతిరెడ్డి బట్టు రాజేందర్‌ను సంప్రదించారు. కాగా సత్యసాయిబాబా జన్మదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ ఎమె ్మల్యే సంజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మెన్ దావ వసంత చేతుల మీదుగా విద్యార్థులు ఆర్య పావని, మరిపెల్లి నిశ్విత, చిగురుల మంజుల, మండాజీ నిధిలకు సైకిళ్లు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై జారిపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన గాజుల రామన్న గౌడ్ అనే వ్యక్తి వృత్తిలో భాగంగా తాడి చెట్టు ఎక్కి గీస్తుండగా మోకు జారీ చెట్టుపై నుండి జారీ పడ్డాడు. రామన్న తలకు, దవడకు, ఛాతిపై తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.

## సెల్ఫీ వీడియో తీసుకుంటూ యువకుడి ఆత్మహత్యాయత్నం...!

*మాల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలం బలవంతపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్ అనే యువ కుడు సెల్ఫీ వీడియో తీసు కుంటూ తన చావుకు మల్యాల ఎస్ఐ కారణ మంటూ తీవ్ర ఆరోపణలతో ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం సంచలనం సృష్టించింది. సదరు యువకుడు సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం కలకలం రేపుతుంది. అనిల్ తనకు సంబంధించిన భూమిని కొందరు కబ్జాకు పాల్పడ్డ విషయం పోలీస్ స్టేషన్‌లో తనకు న్యాయం చేయడం లేదని, ఆపై తనపై అక్రమంగా కేసులు బనాయించారని, రౌడీ షీట్ ఓపెన్ చేసి ఎస్ఐ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ పురుగుల మందు తాగి చనిపోతున్న అంటూ రాష్ట్ర డిజిపికి, కరీంనగర్ సిపి, జగిత్యాల ఎస్పిని వేడుకుంటూ ఈ మేరకు వీడియో అనిల్ చేసిన పోస్టు వైరల్ అయింది. కాగా అనిల్ పరిస్థితి విషమించడంతో వెంటనే అతని కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**- చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు...**

ఇదిలా ఉండగా... అనిల్ పై అనేక కేసులు ఉన్నాయని, వాటిని ఎత్తివేయాలని ఎస్ఐపై తప్పుడు ఆరోపణలతో సెల్ఫీ వీడియోలు పోస్టు చేశారని, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని జగిత్యాల డిఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్‌కు సన్మానం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

డిసెంబర్ 3న జరిగే దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల వివేకానంద స్టేడియంలో నిర్వహించి క్రీడా పోటీల్లో జిల్లా కలెక్టర్ రవిని దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు లంక దాసరి దేవదాసు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెట్పల్లి ఓంప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు మాదాసు ప్రవీణ్, కార్యదర్శి రాజేష్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, వీజేఏసీ కన్వీనర్ అబ్దుల్ అజీజ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ జన్మదినంను పురష్క రించుకుని జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి లింబాద్రి మాట్లాడుతూ డా.ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల మీద బిఎస్పి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిసిలు 55శాతం ఉంటే కేవలం 27శాతం రిజర్వేషన్లు కల్పించడం బిసిలకు అన్యాయం చేసినట్లే అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బిసిల కులగణన చేపట్టాలని, ఎస్సి, ఎస్టిలు పెరుగు తున్న జనాభా దృష్టా ్య వారికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎసి ్ర నాయకులు కోల రాములు, గోరుమంతుల ప్రభాకర్, భాష బద్రి, జెర్రి పోతుల జయంత్, ప్రమోద్, డా.రవి, గణేష్, సలీం, రాజు, తదితరులు పాల్గొన్నారు.



**పేరెంట్స్ కమిటి ఆధ్వర్యంలో...**

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు డా.ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదినంను పురష్క రించుకుని పట్టణంలోని పేరెంట్స్ కమిటి ఆధ్వర్యలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరి గోరుమంతుల సురేందర్, తరి స్వామి, బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, నీరటి నరేంధర్, మదనపల్లి లక్ష్మణ్, అచ్చ లింగం, మేకల ఉపేంధర్, రెగ్గిన్ శేఖర్, వాసల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయిలో అంబేద్కర్ యువజన సంఘం నేత రమేష్‌కు సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ముంబై తెలుగు బహుజన ఫోరం ఆధ్వర్యంలో ముంబై ఈస్ట్ దాదార్‌లోని భారతీయ సమాజ్ సేవా సమితి(మాదిగ) కార్యాలయంలో తెలంగాణ నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ టైగర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నేత ఎర్ర రమేష్‌ని భారతీయ సమాజ్‌సేవ సమితి మాదిగ అధ్యక్షుడు సగ్గయ్యలోల్ల గోవింద్, ముంబై తెలుగు బహుజన ఫోరం జాతీయ నాయకులు మూల్ నివాసి మాలజీలు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్ర రమేష్ మాట్లాడుతూ పూలే, సాహు, అంబేద్కర్‌లు పుట్టిన గడ్డపై నాకు ఇంతటి గౌరవం దక్కినందుకు చాలా గర్వంగా ఉందని నా నిరంతర ప్రయాణం బాబా సాహెబ్ ఆశయసాధనకై ఉంటుందన్నారు. అలాగే తనకు ఇంతటి గౌరవం ఇచ్చిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గురునాథ్ కేదాస్, ఆడిటర్ ప్యాట శివప్ప మహారాజ్, రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ నాయకులు గోరుమంతుల సురేష్, ఎంటిబిఎఫ్ నాయకులు ఆరె దీపక్ మాలజీ, గాయకులు భీంరత్న మాలజీ, మూల్ నివాస్ మాలజీలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతకు ట్రోఫి అందజేసిన జడ్పిటసి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

యువత క్రీడలతో పాటు అని ్న రంగాల్లో రాణించాలని జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్టేడియంలో మల్లాపూర్ సూపర్ మార్కెట్ నిర్వహకుడు పులేరి రాము ఆధ్వర్యంలో తలపెట్టిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో క్రీడాకారుల సౌకర్యార్థం మండల కే ంద్రంలో మినీ స్టేడియంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి పోటీల్లో విజేతగా నిలిచిన మల్లాపూర్, రన్నరప్‌గా నిలిచిన రేగుంట జట్లకు ట్రోఫిలతో పాటు నగదు పారితోషికమును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్స య్య, నాయకులు దేవ మల్లయ్య, ముద్దం శరత్‌గౌడ్, బండి లింగాస్వామి, గంగరాజం, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్, స్పోర్ట్స్‌క్లబ్ సభ్యుడు బండి స్వామిగౌడ్, రాకేష్, మేకల సతీష్, కిషోర్, పాల్గొన్నారు

## ఘనంగా దీపాధారణ

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని బస్టాండ్ రోడ్‌లోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ఆలయంలో రుద్రాభిషేకం, అన్నపూజ, దీపోత్స వాలు ఘంనగా నిర్వహించారు. దీపోత్స వంలో భాగంగా శివసాయి భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు చేపట్టగా, భక్తులు పాల్గొని ఆలయాన్ని దీపాలతో నింపి వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్ గుంటుక జ్ఞానేవ్వర్, మాజీ ధర్మకర్తలు, అన్నం హరీష్, గాండ్లోజి రాజయ్య, సామల గంగనర్సు నర్స య్య, అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, ఈఓ సుదర ్శన్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను సన్మానించిన టాటా, ఆటో, జీబు వెహికల్స్ జెఎసి నూతన కార్యవర్గం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలో మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల టాటా ఆటో, జీబు, టాటా మ్యాజిక్ వెహికల్స్ జెఎసి కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘ అధ్యక్షుడు గుగ్లావత్ శివలాల్ నాయక్ అధ్యక్షతన మూడు మండలాల వాహనాలు నిలుపుదలకు స్థలం అడ్డాల సమస్యను పరిష్కారించాల్సి ందిగా ఎమ్మెలేయకు వినతిపత్రం అందజేశారు. కాగా ఎమ్మెల్యే తన వద్దకు వచ్చి సమస్యను విన్నవిస్తే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు రంగు సంపత్‌గౌడ్, వన్నెల దాస్ వెంకటరమణ, దాసరి రాకేష్, ఉదయ్, గంగాధర్, బైరి చిలకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా తిరుమల చారి

వెల్గటూర్,ప్రభాతవార్త:



వెల్గటూర్ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా రాంనూర్ గ్రామానికి చెందిన సంకోజి తిరుమల చారి రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో విశ్వబ్రహ్మణ సంఘం ఎన్నికలు బుధవారం నిర్వహించారు.అధ్యక్షుడిగా తిరుమల చారి,గౌరవ అధ్యక్షుడిగా సుద్దాల శ్రీనివాస్,ఉపాధ్యాక్షులుగా సుద్దాల రమేష్,గొల్లపల్లి రవీంధర్,ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య,సంయుక్త కార్యదర్శిగా ఈదులయి శంకరయ్య,ప్రచార కార్యదర్శిగా కాశ నరేష్,కోశాధికారిగా తొగిటి ప్రభాకర్,కార్యవర్గ సభ్యులుగా భవాండ్లపెల్లి రవీంధర్,బోనాల వీరబ్రహ్మచారి,వడుకాపురం బ్రహ్మం,సుద్దాల సంతోష్ ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు తిరుమలచారి మాట్లాడుతూ సంఘ సభ్యులను కలుపుకొని సంఘ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి రెండవసారి మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్ల కొనుగోలు సెంటర్లలో సమస్యపై, ధరణి పోర్టల్ సమస్యపై నేడు కాంగ్రెస్ ధర్నా

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

రైతుకు సంబంధించిన ధాన్యం కొనుగోలు సెంటర్‌లో సమస్యలపై, ధరణి పోర్టల్ సమస్యలపై, ఋణమాఫీలపై పిసిసి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నేడు నియోజకవర్గంలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా చేపట్టి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు మాజీ సింగిల్ విండో చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి ధర్నాకు అన్ని మండలాల్లోని కాంగ్రెస్ నాయకులు, యూత్ కా ంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు కూలీలు అదిక సంఖ్యలో తరలివచ్చి ఆయా మండల కేంద్రాల్లో చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## గౌడ గర్జనను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని కీర్తి ఫంక్షన్ హాల్‌లో నేడు చేపట్టనున్న గౌడ గీతా కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టనున్న గౌడ గీతా కార్మికుల గౌడ గర్జనను విజయ వంతం చేయాలని గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం తిరుపతి గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి గర్జన సభ గౌడ హక్కులను ప్రభుత్వానికి తెలియజేయాలని చేపట్టిన్నట్లు తెలిపారు. గర్జన సభకు గౌడ, గీతాకార్మికులందరూ తరలివచ్చి గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

## తొలిమెట్టుతోనే అభ్యసన సామర్థ్యాల పెరుగుదల

రాయికల్, ప్రభాతవార్త



తొలి మెట్టుతోనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందు తున్నాయని జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ పూర్ణ దేవేందర్ అన్నారు. మండలంలోని బోర్నపల్లి, జగన్నాథ్‌పూర్ గ్రామంలోని పాఠశాలలను బుధవారం సందర్శించారు. విద్య పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించడానికి తరగతి గదుల్లో పాఠ్యంశానికి సంబంధించిన బోధన సామాగ్రి వినియోగించాలని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సోపానాలకు అనుగుణంగా బోధించాలని, సి-గ్రేడ్ పిల్లలను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం గ్రామాల్లోని జనాబా వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయులు అలిశెట్టి అమరేందర్, రాపర్తి నర్స య్య, ఆసిఫ్ బేగ్, సుధాకర్, క్లస్టర్ రిసోర్స్ పర్స న్స్ నూతి సత్యనారాయణ, కుడుకల రవీందర్, కార్యదర్శి నరేష్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్గియుండాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

సైబర్ నేరలపై అవగాహన కల్గియుండాలని షీటీం ఏఎస్ఐ ప్రమీల విద్యార్థులు సూచించారు. బుధవారం పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు షీటిం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ బాలబాలికలపై ,మహిళలపై జరుగుతున్న అఘూత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైన సమస్యను మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీటిం తెలుపాలని సూచించారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్




టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్పాలని ఉపాధ్యా యిలకు వివరించారు. మహిళలు, విద్యా ర్థినులు అపద సమయంలో డయల్ 100 జిల్లా రక్షణ విద్యలను నేర్పాలని అన్నారు. ఎలాంటి వేదింపులకు గురైన అమ్మాయిలకు మౌనంగా భరించవద్దని ధైర్యంగా ముందుకు వచ్చి షీంటీం ని సంప్రదించాల ని తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోతే తక్షణమే 1930టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందిస్తె వీలైనంత వరకు డబ్బులు మీకు వస్తాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు




## నేడు గైర్హాజరు ఉద్యోగులకు ఫ్యామిలీ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వికెపి గని కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు గైర్హాజరు ఉద్యోగులకు వారి ఫ్యామిలీ సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని అధికారులు తెలిపారు. 01.01.2022 నుంచి 20.11.2022 వరకు తక్కువ 90లోపు హాజర్లు చేసిన 50 మంది ఉద్యోగులకు ఈ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గైర్హాజరు వల్ల జరిగే దుష్పరిణామాలను, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు వివరించడం జరుగుతుందని చెప్పారు. గైర్హాజరు వలన ఉద్యోగుల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఉద్యోగానికి కూడా ముప్పు వాటిల్లే ప్రమాదాల గురించి తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గైర్హాజరు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో నేడు ఉదయం 8.30గంటలకు హాజరు కావాలని సూచించారు.

## ఆయిల్‌పామ్ పంట సాగుపైన రైతులకు అవగాహన

### కల్పించిన విస్తీరణ అధికారులు

గొల్లపల్లి,ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు పైన విస్తీరణ అధికారులు అలేఖ్య, అన్వేష్ బుధవారం రైతులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు ఆర్థికంగ అభివృద్ధి చెందుతారని, కోతుల బెడద ఉండదని, ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహి స్తున్నదని ,రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య, ఎంపిటిసి సింగిరెడ్డి, మధుకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య, జిల్లా రైతుబంధు మెంబర్ ఓరుగంటి అశోక్‌రాఈవు, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ కుంబాల రాజిరెడ్డి, గ్రామరైతులు కాసారపు రాయలింగం, సింగిరెడ్డి జలేంధర్‌రెడ్డి, ఏలేటి రాజేశ్వర్‌రెడ్డి, సింగిరెడ్డి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాచుపల్లిలో ఆయిల్ పామ్ గురించి సమావేశం

కొడిమ్యాల ప్రభాత వార్త:



నాచు పల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగు గురించి రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయిల్ పామ్ సాగు వివరాలు ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. 1 ఎకరానికి 57 మొక్కలు నాటవలసి ఉంటుంది. ఆసక్తి కలిగిన రైతులు 1 మొక్కకి 2 రూపాయల చొప్పున నాన్ సబ్సిడీ చెల్లించి డిహెచ్ఎస్ఓ జగిత్యాల పేరున డిడి తీసి దానితో పాటు ఆధార్ జిరాక్స్, భూమి పట్టా పాస్ బుక్కు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజు ఫోటోస్ అలాగే 1బి లేటెస్ట్ జిరాక్స్ కాపీని ఉద్యాన వన ఫీల్డ్ ఆఫీసర్ నిమ్మ అనిల్ కు అందంచవలసిందిగా కోరారు. లేదా వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరు. అలాగే నాచుపల్లి గ్రామంలో ఈ రోజు ఆయిల్ పామ్ సాగు డిడి లను సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు అలాగే రైతులు వ్యవసాయ అధికారి మరియు హార్టికల్చర్ ఆఫీసర్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో పి. జ్యోతి, ఉద్యానవన ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఉప సర్పంచ్ బొజ్జ నర్సయ్య, ఏఇఓ మంజుల, పంచాయతి కార్యదర్శి మరియు రైతులు, తిరుమలేష్, సాగర్‌రావు, ప్రమోద్‌రావు, సంజీవరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కట్లకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీరు సమస్య ఉందని తెలుసుకున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన తేలు నరేష్-మానస దంపతులు ప్రాథమిక పాఠశాలలో ప్యూర్‌ఫైడ్ వాటర్‌ను ఏర్పాటు చేశారు. ఎస్సీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో తాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం నరేష్ స్పందించి తాగునీటి కల్పన కోసం పూనుకొని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటూ చిన్న గద్దె నిర్మాణం కూడా చేసి విద్యార్థులకు అండగా నిలిచారు. కాగా ఆ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల అధ్వర్యం అల్పహర పంపిణీ

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం అధ్వర్యంలో వాలం టీర్లు అల్పహారాన్ని పంపిణీ చేశారు. బుధవారం కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకొని స్థానిక హౌజింగ్ బోర్డులోని వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో అల్పహారం వితరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ... అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గంలో పయనించడం ఆదర్శనీయమన్నారు. విద్యార్థులు అల్పహారంతో పాటు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు వృద్ధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అఫీసర్లు, అధ్యాకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



భగవన్ శ్రీసత్య సాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం సత్యసాయి మందిరంలో 97వ జయంతి వేడుకలను సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. సంకీర్తనలు, పల్లకీ సేవ అనంతరం నిత్యన్న దానం సత్రంలో పెషంట్‌లకు అన్నదానం చేశారు. సివిల్ హస్పిటల్‌లో చంటి పిల్లలకు తల్లులకు ఉగ్గు గిన్నెలు, గ్లాసులు, స్పూన్ అందజేశారు. సత్యసాయిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి ట్రస్టు సభ్యులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ "పోరుబాట"

గొల్లపల్లి,ప్రభాతవార్త:



టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపు మేరకు, జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక మార్కెట్ యార్డు దగ్గర రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరుబాట నిరసన కార్యక్రమం గురువారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నట్లు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనవలసిందిగా గొల్లపల్లి మండల ప్రజలకు నిశాంత్ విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాలు ఒక వురం

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఎలిగేడు,ప్రభాతవార్త :

నిరుపేద వర్గాలకు పెళ్లిడుకొచ్చిన ఆడపిల్లల పెళ్లి ఖర్చులకోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఒక వరమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో 42 లబ్దిదారులకు 42 లక్షల నాలుగువేల ఎనిమిది వందల 77రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల రైతుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయిస్తూ ఉపాది హామి పథకం ద్వారా 80 శాతం గ్రామాల్లో సీసీ రోడ్లను పూర్తి చేశామని తెలిపారు. కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక్కటేనని ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలు, సైనికుల్లా పనిచేయాలని కోరారు. గిట్టని నాయకులు ఏవో అబద్దాలు ప్రచారం చేస్తారని ప్రజలు



అభివృద్ధి చేసిన నాయకులను గుర్తించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచులు బూర్ల సింధుజ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్ రెడ్డి, గొల్లి కావేరి, చిలుములు సౌమ్య, గోపు విజేందర్‌రెడ్డి, ఐలయ్యయాదవ్, సింగిరెడ్డి, ఎల్లవ్వ, కొండయ్య, తంగిళ్ల స్వప్న, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు బద్దం తిరుప తిరెడ్డి, నర్నేని సుధాకర్‌రావు, తంగిళ్ల కుమార్, శరత్‌రెడ్డి, అనిల్, బుర్ల సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డిలతో పాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపీవో అనిల్ రెడ్డి, డిటి రాములులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం జిల్లా అధ్యక్షులుగా గంగ లక్ష్మణ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా అధ్యక్షుడిగా దొనకొండ గంగలక్ష్మణ్ జగిత్యాల టౌన్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లా అదనపు కార్యక్రమ అధికారుల సంఘం సమావేశం బుధవారం జగిత్యాల పట్టణంలో డిఆర్‌డిఏ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దొనకొండ గంగలక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరావు, ఉపాధ్యాక్షుడిగా అనిల్, కోశాధికారిగా సుజన్‌లను ఎన్నుకున్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం ముందంజ






**- సైన్స్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు - విద్యార్థి దశ ఉన్నతమైనది**
**- క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు - ప్రతి విద్యార్థికి ఒక గోల్ అనేది ఉండాలి**
**- శాతవాహన యూనివర్సిటీ రసాయన శ్త్రాస ప్రొఫెసర్ డా.సరసిజ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాస్త్ర సాంకేతిక రంగంలో దేశం ముందంజలో ఉన్నదని,సైన్స్ రంగంలో విద్యార్థులకు మంచి బోయస్ ఉన్నానని శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్రం డా.సరసిజ పేర్కొన్నారు.ఎన్ఎస్వీ కో ఆర్డికేషనలో ఘనంగా సంకల్ప 2కె22 వేడుక ఎన్ఎస్వి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో కో ఎడ్యుకేషన్ సీనియర్ సైన్స్ విద్యార్థులు జూనియర్ సైన్స్ విద్యార్థులకు సంకల్ప 2కె22 పేరుతో బుధవారం ఘనంగా స్వాగతోత్సవ వేడుకలను స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డా.సరసిజ పాల్గొని సైన్స్ విద్యార్థులకు భవిష్యత్తులో అమోఘమైన ఉద్యోగాలు ఉన్నాయని కోవిడ్ టైంలో ప్రపంచమంతా అల్లకల్లోలంలో ఉన్నప్పుడు మన హైదరాబాద్ ప్రాంతం నుండి భారత్ బయోటెక్ వారు అందించిన కోవిడ్ మెడిసిన్‌తో అందరూ ఊపిరి పీల్చుకోగలిగారని,అలాంటి అద్భుతమైన యువత మన భారతదేశంలో ఉండటం



వలన ఈరోజు ప్రపంచ స్థాయి దేశాలన్ని భారతదేశం వైపు చూస్తూ అగ్రరాజ్యాలు అన్ని మనదేశం సంస్కృతిని సాంప్రదాయాలను పాటిస్తూ వారి అభివృద్ధికి మన దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు.అంతేకాకుండా హైదరాబాద్ లాంటి ప్రదేశం అన్ని దేశాలకు ఆదిత్యమిస్తూ సాఫ్ట్వేర్ రంగంలో ముందుకు వెళుతుందంటే అందుకు ఉన్న సాఫ్ట్వేర్ ఇంజనీర్లే కారణమని అలాంటి సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కావాలంటే మాథ్యమెటిక్స్ స్టాటస్టిక్స్ సైన్స్ ఒక భాగంగా చదివిన డిగ్రీ విద్యార్థులు రాణిస్తూన్నారని మీరందరూ కూడా అలాంటి సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పాటు భవిష్యత్తులో రీసెర్చ్ రంగంవైపు వస్తూ దేశ అభివృద్ధిలో మీ వంతు పాత్ర పోషించాలని,అన్నారు.ఇప్పుడున్న యువత తల్లిదండ్రులను గౌరవిస్తూ విద్యార్థులు ఎప్పుడు నూతన ఆలోచన విద్యా విధానానికి అనుగుణంగా తన భవిష్యత్తును మార్చుకొని ఉద్యోగాలు సాధించాలని ముఖ్యంగా మహిళలను మన సంస్కృతిని కాపాడే బాధ్యత ఉందని వారందరూ కూడా రాబోయే తరాలకు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.అలాగే ఈ విద్యా సంవత్సరం ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్ఎస్వి విద్యార్థులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక కావడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ జగిత్యాల లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో ఉద్యోగాలు సాధించడానికి నిదర్శనమే నిన్న ఎనిమిది మంది విద్యార్థులు రెడ్డీస్ కంపెనీకి సెలెక్ట్ కావడం అని ప్రతి రంగంలో యువత రాణిస్తుంది అందులో ఎన్ఎస్వీ ఎప్పుడు ముందుంటుందని ఎన్ఎస్వీ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందిస్తానని తెలుపుతూ గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ విద్యారంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్న ఎన్ఎస్వీ విద్యాసంస్థల విద్యార్థులను అధ్యాపకులను మెచ్చుకుంటూ తాను భవిష్యత్తులో ఎన్ఎస్వీ విద్యా సంస్థను ఒక ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు.ఎన్ఎస్వి విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తిని మరింత మెరుగుపరిచేలా డిగ్రీ విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగాలు వస్తున్నాయని ప్రతి దినచర్యలో ప్రతిరోజు సైన్స్ లేకుండా ఏది లేదని సైన్స్ అనేది కేవలం ఇన్నోవేషన్‌కి కాకుండా మన దినచర్యలో కూడా భాగంగా దాన్ని అనుసరిస్తూ సైన్స్‌ను మనం ఒక ప్రయోగాత్మక సబ్జెక్టుగా కాకుండా నిత్యజీవితంలో ఒక సబ్జెక్టుగా ఉపయోగించుకుంటే రాబోయే రోజుల్లో మంచి సైంటిస్టులు తయారవుతారని అన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపు మునీంధర్‌రెడ్డి మాట్లాడుతూ సంకల్ప 2కె22 ద్వారా స్వాగతోత్సవ వేడుకలను స్వాగతం బిఎస్సీ సీనియర్,జూనియర్ విద్యాసంస్థలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ వారు కేవలం చదువులోనే కాదు సాంస్కృతిక రంగంలో కూడా అందరు ఉట్టిపడేలా అమ్మ కాన్సెప్ట్‌తో చేసిన సాంస్కృతిక నాటిక,శివ పార్వతుల వేషధారణలో విద్యార్థులు చేసిన శివతాండవం అందరిలో నూతన ఉత్సాహాన్ని నింపి ఈ వేడుకకు ఒక నూతనత్వాన్ని తీసుకొస్తూ విద్యార్థులు వివిధ జానపదాల ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు.అలాగే ప్రతి విద్యార్థి కూడా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ,అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గోపు మునీంధర్‌రెడ్డి,మహిళా కళాశాల ప్రిన్సిపల్ చిటికెల శ్రీనివాస్‌రెడ్డి, ఏవో శంకరయ్య,అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గాయత్రి విద్యార్థిని ప్రతిభ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సత్యసాయి 97వ జన్మదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించగా, 21వ శతాబ్దంలో మానవతా విలువల పాత్ర గూర్చి కళాశాల స్థాయిలో 336 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన బికాం మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ ఇరుకల్ల సౌమిని ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోగా, సౌమనిని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి చేతుల మీదుగా సత్య సాయి సేవా సమితి వారి ద్వితీయ బహుమతిని బహుకరించారు. సౌమినిని కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం అభినందించారు.

# ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలి

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రైతులకు ధాన్యం సేకరణలో ఇబ్బంది కల్గకుండా ఫ్యాక్స్ చైర్మెన్లు, మిల్లర్లు జాగ్రత్త వహించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గంలోని ఫ్యాక్స్ చైర్మెన్లు, రైస్‌మిల్లర్లతో సమావేశాన్ని ఆర్డీఓ వినోద్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా అన్ని చోట్లా వరిధాన్య సేకరణ జరిపిస్తుందని, నియోజకవర్గంలోని ఫ్యాక్స్ చైర్మెన్లు, రైస్‌మిల్లర్లు రైతులందరికి సహకరించాలని తెలిపారు. రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలందించాలని తెలిపారు.

# నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాత్ర కీలకం

**- అదనపు ఎస్పీ చంద్రయ్య**

**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది పాత్ర కీలకమైనదని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి ఏఎస్పి చంద్రయ్య ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయల్ 100కు కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాధితులకు వేగవంతమైన స్పందన తప్పక ఇవ్వాలని తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతగా మెలగాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పట్టణ, గ్రామాలలో జరిగే అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మొదలైన వాటికి సంబంధించిన డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందిని వెంటనే స్పందించి బ్లూ కోల్ట్ లేదా పెట్రోకార్ సిబ్బంది తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలన్నారు. డ్యూటీలో భాగంగా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాల్సిన అంశాల గురించి



శిక్షణ ఇచ్చారు. బూ ్ల, కోల్ట్ పెట్రోకార్ వెహికిల్ సిబ్బంది తమ విధులలో భాగంగా పాయింట్ బుక్స్, ఎంవో క్రిమినల్స్‌ను చెక్ చేయడం గురించ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్ ్స, పెట్రోకార్ వర్టికల్ ఇంచార్జి సిఐ వెంకటేష్, బ్లై కోల్ట్ ్స, పెట్రోకార్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్లు తప్పనిసరిగా చెల్లించాలి

**- పెద్దపల్లి ఎసిపి సారంగపాణి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వాహనదారులు తమ వాహనాలపై ఉన్న చలానాలను ప్రతీ రోజు చెక్ చేసుకోవాలని, పెండింగ్ చలానాలను తప్పనిసరిగా చెల్లించాలని పెద్దపల్లి ఎసిపి సారంగపాణి సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లు కట్టించారు. అనంతరం మాట్లాడుతూ తనికీల్లో ఒక కారుపై 20 చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాహనదారునిచే కట్టించామని అన్నారు. రవాణా శాఖ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, వాహనదారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. తనిఖీల్లో సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఎస్ఐ మౌనికతోపాటు సిబ్బంది ఉన్నారు.



# మోడల్ స్కూల్ విద్యార్థులతో రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ ఆడియో కాన్ఫరెన్స్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని ఘన్మకుల ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న 250 మంది విద్యార్దులతో మోడల్ సూల్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఉషారాణి బుధవారం ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా సంభాషించారు. రెండు సంవత్సరాల కరోనా తర్వాత ప్రస్తుత విద్యా సంవత్సరం సక్రమంగా నడుస్తుందని, ఈ సంవత్సరం పూర్తి స్థాయి సిలబస్‌తో పరీక్షలు ఉంటాయని, విద్యార్దులు ఇప్పటి నుండే సంసిద్ధం కావాలని సూచించారు. కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉన్నప్పుడు విద్యార్దులు మంచి ఫలితాలు సాధిస్తారని ఉద్భోధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ. వేణుగోపాల్ రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో నారాయణపూర్ రిజర్వాయర్ సాగునీరు అందిస్తాం

- పాపం ఒకరిది అయితే ...శాపం మరొకరికా
- నారాయణపూర్ నిర్వాసితులకు త్వరలోనే పరిహారం అందిస్తాం
- మీ ఊరికి వస్తా....మీలో ఒకడిని...నాజన్మనిచ్చిన ఊరిని ఆదుకోలేనా
- ప్రతిపక్ష కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే సుంకె



**ప్రభాతవార్త,గంగాధర:** ఈయేడు కురిసిన భారీ వర్షాల కారణంగా నారాయణపూర్ చెరువు నిండి ప్రమాదకరంగా మారిందని ముంపు గ్రామాల ప్రజలను సురక్షితంగా తరలించి ఆదుకున్నామని ఎలాంటి ప్రాణా ఆస్థి నష్టం జరుగకుండా కాపాడమని దాని మూలంగా చెరువు కట్ట గండి పడి నీరు బయటికి వెళ్ళి పోవడం మూలానా యాసంగి పంటకు రైతులకు నీరు అందించడంలో జాప్యం జరుగుతుందని త్వరలోనే నీరు అందిస్తామని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. రైతులకు వ్యవసాయ సాగునీటిని వచ్చే మార్చికల్లా చెరువు కట్ట పనులు పూర్తి చేసి నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో బుధవారం విలేకరులతో మట్లాడారుచేరువు కట్ట తాత్కాలిక మరమత్తులకు టెండర్ల దశలో పనులు ఉన్నాయని అన్నారు.ముఖ్యమంత్రికి సమస్యను వివరించి 19లక్షల 90వేలు అంచనాతోనిధులు మంజూరు చేయించి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.మార్చి నెలకల్లా ఎల్లంపల్లి పైప్‌లైన్‌ద్వారా రిజర్వయర్‌నింపి పంపింగ్ చేస్తామని అన్నారు.

**ముంపుగ్రామాల పాపం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదే:** నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించకపోవడం అనాటి కాంగ్రేస్ ప్రభుత్వానిదే అన్నారు.2008లో ముంపుగా ప్రకటించకుండా పెద్దమనుషులతో ఒప్పందం కుదుర్చుకొని తప్పుచేశారని అన్నారు. అనాడు పాపం చేసిన కా ంగ్రేస్ నేడు శాపం మారిచ్చారని అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వంపై బురుదజలడం ఏమిటని మండిపడ్డారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం ప్రతిపక్ష కాంగ్రేస్,బిజేపి పార్టి నాయకులకే చెల్లుతుందని అన్నారు. ఎలాంటి నిధులు నియోజకవర్గానికి ఇవ్వని ఎంపి బండి సంజయ్ తెలిసి తెలియని మాటలు మాట్లాడం సరియైంది కాదని అన్నారు. తాను అధికారంలోకి వచ్చాకా నిర్వాసితులకు పరిహారం అందించానని అన్నారు. నేటికి మంపు గ్రామాలు చర్లపల్లి, మంగపేట, నారాయణపూర్ గ్రామాలకు పరిహారం 16కోట్ల 50లక్షల రూపాయలు 86 ఎకరాలకు త్వరలోనే అందిమని అన్నారు. త్వరలోనే నారాయణపూర్ సందర్శిస్తానని జన్మనిచ్చిన ఊరిని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. కొడిమ్యాల, గంగాధర బోయిన్‌పల్లి మండలాలల రైతులు సహకరించాలని కోరారు.2018నుండి ఎగువనున్న రిజర్వాయర్‌లు నింపి ఆదుకుంటున్న ఘనత టిఆర్ఎస్‌ప్రభుత్వానిదే అన్నాఉ. ఈకార్యక్రమంలో కొండగట్టు దేవాలయం ఆలయ కమిటి డైరెక్టర్ పుల్కం నర్స య్య,సింగిల్ విండో చైర్మన్ల తిర్మల్‌రావు, బాలగౌడ్, వైస్ఎంపిపి కంకణాల రాజగోపాల్:రెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు గంగాదర్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి, రైతు సమన్వయకమిటి అధ్యక్షులు పుల్కం గంగన్న ప్రజాప్రతినిధులు కార్యకరత్లఉ పాల్గొన్నారు.

# రెస్క్యూటీం సేవలు అభినందనీయం : ఆర్జీ3, ఏపిఎ జీయంలు



**రామగిరి, నవంబర్23, ప్రభాతవార్త:** సింగరేణి రెస్క్యూటీం సేవలు అభినందనీయమని, వారి సేవలకు దేశస్థాయిలో కీర్తి రావడం ఆభినందనీయమని ఆర్జీ3,ఏపిఎల జనరల్ మేనేజర్లు తన్నీరు వెంకటేశ్వరరావు, ఎన్‌వికె. శ్రీనివాస్‌లు బుధవారం అన్నారు. వివరాల్లోకి రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపిఎ జీయంలు గత 18నరాజస్థాన్‌లో జరిగిన ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూటీం సభ్యులు పాల్గోన్ని వివిధ రంగాల్లో రాణించి ఛాంపియన్‌షిప్‌తో పాటు 8బహుమతులు సాధిండచంతో సింగరేణి రెస్క్యూకు దేశస్థాయిలో కీర్తి రావడం ఆభినందనీయంగా ఉన్నదని ఆర్జీ3, ఏపిఎ జీయంలు అన్నారు. ఈ సందర్భంగా రెస్క్యూటీం సభ్యులు కెప్టెన్ అనిల్‌కుమార్, మురళీకృష్ణ, ఎస్‌కె. ముదాఆలీ, టీ.తేజలను జీయంలు వేర్వ్వరుగా ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్బంగా వారు వేర్వ్వరుగా జరిగిన కార్యక్రమాల్లో జీయంలు మాట్లాడుతూ సింగరేణి రెస్క్యూ టీం సభ్యులు సింగరేణి సంస్థలో అత్యవసర పరిస్థితుల్లో తమ ప్రాణాలను పణ్ణంగా పెట్టి ఆపదలో ఉన్న వారి ప్రాణాలే కాకుండా సంస్థ ఆస్తులను కాపాడటంలో వారికేవ్వరుసాటి లేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎల్‌పి ఎస్‌ఓటూ జీయం భైద్య, ఓసిపి1,2 ప్రాజేక్ట్ అధికారులు ఎన్.రాధకృష్ణ, మచ్చ్యగిరి నరేందర్, ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్.వెంకటరమణ, రెస్క్యూ టీం ఇంచార్జి మాధవరావు, క్వాలిటీ అధికారి బీవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత తప్పిదాలపై దృష్టి పెట్టకుండా విధానాలపై దృష్టి పెట్టాలి

- మైనింగ్ డిడిఎంఎస్ పి.సనత్ కుమార్
- సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్‌పై అవగాహన కార్యక్రమం




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** వ్యక్తిగత తప్పిదాలపై దృష్టి పెట్టకుండా విధానాలపై దృష్టి పెట్టాలని, సిఓపి, ఎస్‌ఓపిలను అమలు చేసినట్లయితే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని డిడిఎంఎస్ మైనింగ్ హైదరాబాద్ రీజియన్ జోన్ 1 పి.సనత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఎన్‌సిఓఎ క్లబ్‌లో ఏరియా జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన బుధవారం సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్, ఇంప్లిమెంటర్, మానిటర్ పాత్రపై ఒక్క రోజు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సదస్సు ను రామగుండం రీజియన్‌లోని అన్ని ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో చేపట్టారు.సేఫ్టీ జిఎం కార్పొరేట్ గురువయ్య, డిడిఎంఎస్ మైనింగ్ హైదరాబాద్ రీజియన్ జోన్ 1 పి.సనత్ కుమార్ , ఎఎల్‌పి జిఎం ఎన్‌వికె.శ్రీనివాస్, ఆర్జీ 3 జిఎం టి.వెంకటేశ్వర్ రావు, ఆర్జీ 1 అఫీషియేటింగ్ జిఎం రాంమోహన్, రామగుండం రీజియన్ రక్షణ జిఎం ఎస్.సాంబయ్య, అన్ని ఏరియాల రక్షణాధికారులు, ఐఎస్‌ఓ నుంచి డివైజిఎం అశోక్, అన్ని ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులు ఈ సదస్సు లో పాల్గొన్నారు. సిమ్ టార్స్ డిజిఎం ఎకెకె శర్మ ఈ సదస్సు లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనులలో సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్‌ను వివరించారు. మైనింగ్ డిడిఎంఎస్ పి.సనత్ కుమార్ మాట్లాడారు. అన్ని యూనియన్ల ప్రతినిధులు వ్యక్తపరిచిన సందేహాలను ఈ సందర్భంగా ఆయన నివృత్తి చేశారు. సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్‌ను విపులీకరించి వాటి ప్రాధాన్యతను వివరించి వాటి అమలు చేయు విధానాన్ని సేఫ్టీ జిఎం కార్పొరేట్ గురవయ్య తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, అఫీషియేటింగ్ ఎస్‌ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, సిహెచ్.వెంకట్ రావు, అన్ని ఏరియాల సేఫ్టీ అధికారులు, యూనియన్ల ప్రతినిధులున్నారు.

# రామగుండం కమీషనరేట్‌లో పోలీసుల బదిలీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఎస్‌ఐలను బదిలీ చేస్తూ రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం ట్రాఫిక్ ఎస్‌ఐ ఎస్.లక్ష్మణ్‌ను ఎస్‌హెచ్‌ఓ లక్షెట్‌పేట్‌కు, రామగుండం అటాచ్ సిఎస్‌బి ఎస్‌ఐ కె.ప్రసాద్‌ను లక్షెట్టిపేట్ ఎస్‌ఐ2గా, లక్షెట్టిపేట ఎస్‌ఐ డి.చంద్రశేఖర్‌ను విఆర్ ఆసిఫాబాద్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మిల్లర్ల ధాన్యం దోపిడిని ఆరికట్టాలి

- రోడ్డెక్కిన రైతులు - ముత్యంపేటలో రైతుల ధర్నా

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** రైతులు కష్టపడి పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు పిఎసిఎస్, ఐకెపికి తరలిస్తే తూకంలో మిల్లర్లు దోపిడికి పాల్పడుతున్నారాని, మిల్లర్ల దోపిడిని ఆరికట్టాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ముత్యంపేట గ్రామంలో రోడ్డుపై రైతులు బుధవారం ధర్నా చేపట్టి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ధాన్యాన్ని పోసి భైఠాయించి రాస్తారొకొ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్ల దోపిడిని ఆరికట్టాలని అన్నదాతలు పెద్దఎతు ్న నినాదాలు చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ 40కిలోల ధాన్యం బస్తాలో, 40కిలోల 600గ్రాములు తూకం వేయాల్సి ఉండగా మిల్లర్లు ఒక బస్తాకు 43కిలోల ధాన్యం పంపించాలని ఒత్తిడి చేస్తున్నారాని తెలిపారు. మిల్లర్లు చేస్తున్న దోపిడిపై ఆధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు దేశెట్టి భూమేష్ మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందని వెంటనే ఆధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలన్నారు. కాగా రైతుల రాస్తారొకొతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో దేశెట్టి కిరణ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, దామ రాజేష్, తోట సంతోష్, రాజేశ్వర్‌రెడ్డి, మగ్గిడి వెంకటరెడ్డి, ఆనంద్‌గౌడ్, గాండ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



**ధర్నా స్థలానికి చేరుకున్న తహసీల్దార్, ఆర్డీఒ...:** ఒక బస్తాకు 40కిలోల 600గ్రామలు మాత్రమే పంపించాలని రైతులకు స్పష్టమైన హామీ ఇస్తున్నట్లు తహసీల్దార్ రవీంధర్, ఆర్డీఒ వినోద్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు నిరాకరిస్తే రైస్ మిల్లర్లను సీజ్ చేస్తామని తెలిపారు. ఇట్టి హామీతో రైతులు ధర్నా విరమించారు.

# సిఎం కేసీఆర్ రైతాంగంపై ప్రత్యేక దృష్టి

- రైతాంగ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త:** అసలైన రైతు బాంధవుడు తెలంగాణ సిఎం కెసిఆర్ అని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి అధ్యక్షత సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు, రైతుభీమా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతిదాన్ని మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. అనంతరం మార్కెట్ ప్రాంగణంలో లక్ష స్కేర్ ఫీట్ వైశాల్యంలో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్‌ను పరిశీ లించారు. ఈ సందర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ట్రేడర్‌లకు, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, వచ్చే సీజన్ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. ధాన్యాన్ని తప్ప తాలు లేకుండా చూడాలని, కటింగ్ చేస్తే సహించేది లేదన్నారు. రైతులు కేంద్ర వైఖరిని ఖండించాలని పిలుపునిచ్చారు.బియ్యం ఎగుమతి పై 20 శాతం సెస్,నూకల ఎగుమతి నిషేదం రైతులకు, వ్యాపారులకు, శాపంగా మారిందని, రైతులు ఎక్కడికక్కడ ఖండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అసిఫ్, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పురపాలక సంఘం కార్యాలయ భవనంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సంవత్సరంకు గాను పారిశుద్ధ్యంలో ఉత్తమ సేవలు అందించిన జనగాం రమేష్, జవాజీ నాగమ్మ, గుల్లి సురేష్, మైస రమ, దొడ్డే వనిత పారిశుద్ధ్య కార్మికులను బుధవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు రావికంటి రాజు, పాతకాల రమేష్, శ్రీపతి నరేష్, బొంగోని వీరన్న, గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, కుతాడి రాజయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



**- పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన సత్యసాయి బాబా సేవ సమితి....**

సత్యసాయి బాబా 97వ జన్మదినం పురస్కరించుకుని పురపాలక సంఘం జమ్మికుంట పారిశుద్ధ్య వర్కర్లకు వారి పనిని గుర్తించి సత్యసాయి బాబా సేవా సమితి ఉదారముగా చలికాలం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి భక్తులు చందా విశ్వనాథం, డాక్టర్ సత్యం, సావిత్రి, సాయి, సేవకులు సతీష్, ఇతర భక్తులు ఈ కార్యక్రమానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపారు.

## ది గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు ఆర్థిక సహకారం

**- లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కు అందజేసిన మున్సిపల్ చైర్మన్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట ది గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు ఆర్థిక సహకారం అందిస్తుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, జమ్మికుంట శాఖ నందు జరిగిన ఒక కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గాయత్రి బ్యాంక్ యొక్క ఖాతాదారుడు పోలు రవి కుటుంబ సభ్యులకి 1 లక్ష రూపాయల ప్రమాద భీమా చెక్కుని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ కునమల్ల రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... ఖాతాదారులకి కనీస డిపాజిట్‌తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కలిపిస్తూ వారికి గాయత్రి బ్యాంక్ అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటిఎంలలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత నగదు అవసరాలను తిరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**- మహాసభల పోస్టర్ ఆవిష్కరణ**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అశోక్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈనెల 27, 28, 29 తేదిలలో నల్గొండలో జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ కోరారు. బుధవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ... మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలలో రైతు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే ఉద్యమాలకు కార్యచరణ రూపొందించినట్లు చెప్పారు. ఈ మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సంగ్ అధ్యక్షులు డాక్టర్ అశోక్ దావాలే ప్రధాన కార్యదర్శి హన్నన్ మొల్ల, కార్యదర్శి డా. విజ్జు కృష్ణన్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలకు ప్రాముఖ్యత ఉందని చెప్పారు. ఈనెల 27న భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రైతులు అధిక సంఖ్యలో హజరై జయపద్రం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటి సభ్యులు చెల్పూరి రాములు, జక్కుల రమేష్ యాదవ్ కుమార్, సిరికొండ మధనయ్య, చల్ల ప్రభాకర్, నందితో పాటు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల క్రాస్ రోడ్డు సమీపంలో గల హెచ్‌పి పెట్రోల్ పంపు నిర్వాహకులు బుధవారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 97వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పెట్రోల్ పంపు నిర్వాహకులు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త సురేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుమారు 700 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త సునీల్, సంతోష్‌లతో పాటు పెట్రోల్ పంపు సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 55వ జన్మదిన వేడుకలు తిమ్మాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ హజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... బహుజన బతుకు మారాలంటే బిఎస్‌పి తోనే సాధ్యం అని అన్నారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు రాజ్యాధికార సాధించే వరకు నిరంతర కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ అక్కి బాలకిషన్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాతంగి మల్లయ్య, అసెంబ్లీ కోశాధికారి ఎగొల్ల వెంకన్న గౌడ్, మండల కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, వొద్దిరాల అభిలాష్, సెక్టార్ అధ్యక్షులు వేల్పుల పోచయ్య యాదవ్, సెక్టార్ కార్యదర్శి కళ్యాణం మల్లేశం, పైడిపల్లి రాజు, కనకం ప్రవీణ్, గుంటు బంగారి, మాతంగి శేఖర్, సీనియర్ నాయకులు సంగుపట్ల మల్లేశం, పెద్దొల్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 25న కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్నందున సమావేశానికి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని మల్యాల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముప్పారపు రామస్వామి కోరారు. బుధవారం మల్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ బలోపేతంలో భాగంగా అధ్యక్షులు మందకృష్ణ కరీంనగర్‌లో జరిగే ఉమ్మడి సమావేశానికి వస్తున్నారని, మండలంలోని ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నక్క రాజన్న, సర్వపూర్ రమేష్, బాలయ్య, లచ్చన్న, కొత్తూరు రాజయ్య, చిట్యాల రాజయ్య, ఇటుక మల్లయ్య, రాజ నర్సయ్య, తెడ్డు ఎల్లయ్య, నక్క నర్సయ్య, నక్క రాజయ్య, దొనకొండ పోచయ్య పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ అలువాల కోటి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



నుస్తులాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సహకారంతో తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల పరిధిలోని 7గురు రైతు సోదరులకు గొర్ల పెంపకం పథకం క్రింద మంజూరైన రూ. 52 లక్షల దీర్ఘకాలిక రుణాలను సంఘ చైర్మన్ అలువాల కోటి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అలువాల కోటి మాట్లాడుతూ.... రైతు సోదరులు సంఘం నుండి వచ్చే రుణాలను సద్వినియోగపర్చుకుని తిరిగి సకాలంలో వాయిదాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సిఈవో గుర్రం ఆంజనేయులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇసాముద్దిన్, నాయకులు ఉప్పుగల మల్లారెడ్డి, తిరుపతి, సదానందం, ప్రశాంత్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి చేయూత

**- గ్రామ సర్పంచ్ మానస**

శంకరపట్నం, ప్రభాత వార్త:



మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ సర్పంచ్ బత్తుల మానస, పాలకవర్గం బుధవారం బాధిత కుటుంబానికి చేయూతనందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస మాట్లాడుతూ... గ్రామానికి చెందిన వ్యక్తి మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పాలకవర్గం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కన్నెబోయిన జంపయ్య, వార్డు సభ్యులు పదాల తిరుపతి, సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహంలో సకల సౌకర్యాలు

### - వార్డెన్ రవీంద్ర స్వామి

చందుర్తి, ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చందుర్తి ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి అన్నారు. సంక్షేమ గృహంలో విద్యార్థులకు చలిని దృష్టిలో పెట్టుకొని దుప్పట్లు, స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్రస్వామి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహంలోని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం అల్పాహారం, పాలు రాత్రి పండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఉచిత పాఠ్య పుస్తకాలు కూడా అందించడం జరుగుతుందన్నారు. చలికాలంలో ప్రభుత్వం ప్రత్యేకంగా దుప్పట్లు, స్వెట్టర్లు, అందించినట్లు తెలిపారు.

## చందుర్తిలో బుద్ధుని విగ్రహం ధ్వంసం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ముందు ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుని విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గత ఆరు మాసాల క్రితం ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహాన్ని ప్రారంభించకముందే మందుబాబులు ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి పులి రేణుక సత్యం తీవ్రంగా ఖండించారు. బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## సర్పంచ్‌ను కలిసిన గౌడ కులస్థులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని రామలక్ష్మణపల్లె గ్రామ సర్పంచ్ దమ్మ రవీందర్‌రెడ్డిని కలిసిన గౌడ సంఘం సభ్యులు, ఎల్లమ్మ గుడి సమీపంలో నాటిన ఈత వనంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని కట్టవెంట ఉన్న చెట్లను కూడా కాపాడాలని, సుమారు నాలుగు వేలకు పైగా మొక్కలు ఉన్నాయని అక్కడక్కడ కొన్ని మొక్కలు వాడిపోతున్నాయని వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ను కోరారు. అందుకు స్పందించిన సర్పంచ్ గౌడ కులస్తులతో మాట్లాడుతూ చెట్లను రక్షించడానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని నిరంతర ప్రక్రియగా చెట్లకు రక్షణ కొనసాగుతుందని తెలిపారు. సర్పంచ్‌ను కలిసిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి బాలకిషన్‌గౌడ్, వైస్ ప్రెసిడెంట్లు అతికెం బాలకిషన్‌గౌడ్, బైరి నర్స య్యగౌడ్, కోశాధికారి బండి ఆశాగౌడ్, పొట్టి రాములుగౌడ్, కోల పర్శరాములుగౌడ్, బండి లక్ష్మణ్ గౌడ్, బండి రాజుగౌడ్, బురుజుకింది రమేశ్‌గౌడ్, జవ్వాజి మీనయ్యగౌడ్, తీగల దేవయ్యగౌడ్, చేపూరి వెంకటేశ్‌గౌడ్, పొట్టి చంద్రయ్యగౌడ్, తీగల వెంకటేశంగౌడ్ తదితరులు ఉన్నారు.

## వివాహిత అదృశ్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన నాగారపు కళ(45) అనే వివాహిత అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన నాగారపు రాజశేఖర్ తల్లి నాగారపు కళ బీడీలు చుడుతూ ఇంటివద్దనే ఉంటుంది. ఈ క్రమంలో ఈ నెల 21 రోజున మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంట్లో ఎవరూలేని సమయంలో వెళ్లిపోయింది. సాయంత్రం ఏడు గంటలైనా ఇంటికి రాకపోవడంతో వారి బంధువుల ఇండ్లలో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా కనబడలేదు. దీంతో బుధవారం నాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9100189874 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## ఇసుక క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు వినతి

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో మానేరు నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ బుధవారం వినతి పత్రాన్ని సమరి ్పంచారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా ఇసుక అక్రమార్కులు కనీస నిబంధనలు పాటించకుండా ఒక చాలెన్ తీసి ఓవర్ లోడ్‌తో లారీల్లో ఇసుక రావాణా చేస్తున్నారని, ఇలా ఇసుక తీయడం వల్ల భూర్భ జలాలు అడుగంటి పోయి రైతులకు తీవ్రమైన పంట నష్టం జరుగుతుందని, అలాగే ప్రతి రోజూ కొన్ని వందల లారీలు తిరగడం వల్ల రోడ్డు ధ్వంసం అవుతుందని అన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇసుక క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### - ఎస్ఐ రమేష్

చందుర్తి, ప్రభాతవార్త :



విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అసాంఘీక కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, ఫోక్సో కేసులు, అసాంఘీక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడవాలన్నారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని కోరారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త :



పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే సానిటేషన్ సిబ్బంది తమ ఆరోగ్యం కాపాడుకోవాల్సి న బాధ్యత వారిపై ఎంతో ఉందని మున్సిపల్ చైర్‌పర ్సన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. బుధవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పిపి కిట్లు, గౌ ్లజ్‌లు, షూ వినియోగంపై కమిషనర్ జి.అన్వేష్‌తో కలిసి సానిటేషన్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉందంటే సానిటేషన్ సిబ్బంది కృషివల్లనే అన్నారు. వార్డులను శుభ్రం చేసే సమయంలో డంప్‌యార్డు వద్ద పరిసర ప్రాంతాలు పరిశుభ్రం చేస్తున్నప్పుడు గ్లౌజ్‌లు, షూ ఆప్రాన్‌లు పిపి కిట్లు తప్పకుండా ధరించాలన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా మున్సిపాలిటీ సానిటేషన్ సిబ్బంది చేసిన సేవలు ఎనలేనివన్నారు. సిబ్బందికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్లౌజ్‌లు, షూ, ఆప్రాన్లు అందిస్తున్నామని వారికి ఏమైనా ఇబ్బంది ఉంటే తప్పకుండా మా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలన్నారు. పట్టణ ప్రజల సహకారం మున్సిపల్ సానిటేషన్ సిబ ్బంది వల్లే 2022 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత అవార్డు వేములవాడ మున్సిపాలిటీకి రావడం జరిగిందన్నారు. ప్రజలు తమవంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, సిస్టం మేనేజర్ వంశీ, మున్సిపల్ సానిటేషన్ సిబ్బంది,

## భవిష్యత్ పోరాటాలకు సిద్ధంకండి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



భవిష్యత్ పోరాటాలకు సిద్ధంకావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు పిలుపునిచ్చారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ జిల్లా మూడో మహాసభలు పెద్దపల్లిలోని సిరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారని, సమయ పాలన లేకుండా అధిక శ్రమకు గురవుతున్నారని, కానీ వారిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు బత్తిని సంతోష్, ఇరుగురాళ్ల లచ్చయ్య, పూనమల్ల అశోక్, ఎండి.ఖాజా, ఆకుల రాజయ్య, తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్, నాగయ్య, నరేష్, ఆనంద్ తదితరులున్నారు.

## నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈర్ల కొమురయ్య

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ధరణి పోర్టల్ రద్దు, పొరపాటుగా నమోదైన భూ సమస్యల పరిష్కారం, అర్హులైన వారికి పట్టాలు, కౌలు చట్టం అమలు, రైతు రుణ మాఫీ తదితర డిమాండ్ల సాధనకై నవంబర్ 24వ తేదీన మండల కేంద్రాల్లో, నవంబర్ 30న నియోజక వర్గ కేంద్రాల్లో, డిసెంబర్ 5న జిల్లా కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఈర్ల కొమురయ్య పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె.అక్బర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి.రాజయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి పిఎస్.విజయ్‌కుమార్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ నాయకులు ఫిరోజ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కోదాది ప్రశాంత్ రాజ్ తదితరులున్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త :




డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వేరో మండల అధ్యక్షుడు సుంచు అరుణ్ ఆధ్వర్యంలో యువకులు, కార్యకర్తలు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు నినాదాల రూపంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో మండల కోశాధికారి కదేసి బాలు, స్వేరో టౌన్ ప్రెసిడెంట్ సుంచు కిరణ్, కట్కూరి అంజి, సకలి రాజు, సుంచు అంజి, నర్సింలు, మహేష్, గణేష్, మనోజ్, తరుణ్, నవీన్, వంశీ, గణేష్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బీఎస్పీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్ మాట్లాడుతూ బహుజన రాజ్య సాధనకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. తెలంగాణలో రానున్నది బహుజన రాజ్యమేనని తెలిపారు. అందుకోసం అహర్నిశలు శ్రమించి బహుజనుల కల సాకారం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిలు రత్నపురం రమేశ్, మెస్రం జంగుబాపు, ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి



మిలింద్‌కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మహిళా నాయకులు ప్రేమకల, మీనాక్షి, ప్రియాంక, స్వేరోస్ జిల్లా నాయకులు సాయిచరణ్, బిట్ల చైతన్య, కుమారి, కిరణ్ పాల్గొన్నారు.

### కలెక్టర్‌చౌక్‌లో రాస్తారోకో...

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకల అనంతరం బీఎస్పీ నాయకులు స్థానిక కలెక్టర్ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. తమ నాయకుని జన్మదిన సందర్భంగా తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రాత్రికి రాత్రే మయం చేయడం సబబు కాదని తెలిపారు. తెలంగాణలో బీఎస్పీ బలమైన శక్తిగా ఎదగడం చూసి అధికార పార్టీకి వెన్నులో వణుకు పుడుతోందని తెలిపారు. దీనికి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే జోగురామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ బాధ్యత వహించాలన్నారు.

## బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన బలరాం జాదవ్

బోథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ సందర్శించారు. ఈసందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ రాబోయేది పరీక్షల కాలం కాబట్టి ఒక ప్రణాళిక ఏర్పర్చుకొని ఇష్టపూర్వకంగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 16 సంవత్సరాల బాలబాలికలకు కబడ్డీ ఎంపిక పోటీలు జరుగుతాయని, ఆసక్తి గల క్రీడాకారులు డిసెంబర్ 31వ తేదీ లోపు రూ.30 ఎంట్రీ ఫీజు, ఒక పాస్ సైట్ ఫొటో తీసుకొని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గుండెటి అఖిల్‌కు మధ్యాహ్నం 2గంటలకు రిపోర్ట్ చేయాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాయల్ శంకర్, రాష్ట్రపాల్ తెలిపారు.

## ఆదివాసీల ఆస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

నేరడిగొండ, ప్రభాతవార్త:



డిసెంబర్ 9న ఇంద్రవెల్లిలో నిర్వహించే ఆదివాసీల ఆస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఆదివాసీ భవనంలో సమావేశం నిర్వహించి, సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలుగా భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలన్నారు. ఆదివాసీల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నేరడిగొండ మండల అధ్యక్షులు జుగునక్ సంబన్న, ప్రధాన కార్యదర్శి కానక గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కోట్నాక్ కోటేశ్వర్, ఎంపీటీసీ మాదాడి కృష్ణ, సిడాం ప్రభాకర్, విద్యార్థి సంఘం నాయకులు మేస్రం భాస్కర్, సలాం వరుణ్ పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేలలో ఫారెస్ట్ అధికారుల వివక్ష

### - ఆదివాసిలకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

### తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య మాట్లాడుతూ మామడ మండలంలోని పరిమండల్ గ్రామంలో సాగుచేసుకున్న భూములలో బలవంతంగా చెట్లు నాటి వారికి పోడు భూములు సర్వే నిర్వహించడంలో వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హరితహారం పేరుతో భూములను లాక్కుని చెట్లు నాటి ఆదివాసులను అన్యాయం చేస్తున్నారని, పట్టాలు ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు. ఆదివాసి చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని వివిధ సమస్యలపై డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలో ఆదివాసిలకు కల్పించిన హక్కులు చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలోకి తొక్కుతూ జల్ జంగిల్ జమీన్‌ల నుంచి ఆదివాసిలను గెంటివేసే చర్యలకు పాల్పడుతూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అట్టహాసంగా సర్వేలు చేపడుతూ రేపో మాపో అంటూ పోడు భూముల పట్టాలు పంపిణీ పేర కేసీఆర్ ప్రభుత్వం 2014 నుంచి 2022 సంవత్సరం వరకు కూడా ఒక్క గుంట భూమికి హక్కు పత్రం ఇవ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2006 చట్టం ప్రకారం పోడు భూముల సాగుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల చివరిలో భవిష్యత్ ఉద్యమ కార్యచరణని దృష్టిలో ఉంచుకుని మామడ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సాకి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్‌లు సురపు సాయన్న, చుంచు శ్రీనివాస్, కార్యదర్శులు రాజుల నారాయణ, పోతురాజు, శ్రీనివాస్, ఇప్ప లక్ష్మి, పర్స లక్ష్మి, ఇప్పలస్మవ్వ, రాజుల పద్మ, ఇప్ప భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## క్రీడాలతో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలి

### -మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



క్రీడాలలో ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి ఎదగాలన మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవార ఐపీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సిమ్మింగ్ పోటీల కార్యక్రమంలో హాజరయ్యారు. సౌత్ జోడ్ డిస్టిక్ లెవల్ 1,2,3 లెవెల్స్ జోనల్ సిమ్మింగ్ సెలక్షన్ పోటీలను ప్రారంభిస్తూ ఇంద్రర ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పాల్గొని రాష్ట్ర స్థాయిలో పాల్గొనే స్విమ్మింగ్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు.స్విమ్మింగ్ కాంపిటీషన్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమోంటోలతో పాటు మెడల్స్‌ని బహుకరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ క్రీడాలు విద్యార్థులలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వానికి ఎంతో వెసులుబాటు కల్పిస్తుందన్నారు. గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. జైనథ్ మండలంలో మూడు కోట్ల50లక్షలతో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేసినటువంటి ఎమ్మెల్యే జోగురామన్న, క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఒలంపిక్స్ అధ్యక్షులు బాలురి గోవర్ధన్‌రెడ్డి, గిరిజన క్రీడాధికారి పార్థసారథి, సెక్రటరీ డి మహేష్‌కుమార్,కౌన్సిలర్లు ధర్మపాల్, భూమన్న, కోచ్‌లు కృష్ణకుమార్, చంద్రకాంత్, వంశీ, ఉదయ్, కృష్ణ పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యా లయంలో బుధవారం తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలో బీఎ ల్ఓలకు, వీఆర్ఏలకు ఓటర్ ఐడీ ఓటరు జాబితా గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు ఐటీ కార్డు కల్పించి వారికి ఓటరు ఐడి గురించి అవగాహన కల్పించాలని తసీల్దార్ అఆన్నారు. ఈకార్యక్రమంలో దిప్టి సంతోష్‌కుమార్, ధరణి ఆపరేటర్ అరవింద్, ఆపరేటర్ సాయి, బీఎల్ఓలు, వీఆర్ఏలు ఉన్నారు.

## కొండగట్టుకు బయల్దేరిన ఆంజనేయ స్వాములు

నేరడిగొండ,ప్రభాతవార్త:



మండలంలోని కుమారి గ్రామం నుంచి బుధవారం కొండగట్టుకు స్వాములు బయలుదేరారు. అంజేయ స్వామి మాలధారణతో బొడ్డు సుభాష్‌గౌడ్, భూతి నారాయణ, శంకర్, నర్సిములు, భూమన్న ప్రయాణమయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకుంటే టీఆర్ఎస్‌కు అసలు ఉనికే ఉండేది కాదు

**- ఇన్నికోట్లతో ఖానాపూర్‌లో జరిగిన అభివృద్ధి ఇంతేనా**

**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి.దయానంద్**

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఇన్నికోట్లతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని టీఆర్ఎస్ నాయకులు బుధవారం రోజు అన్నారు. ఖానాపూర్ పట్టణం అభివృద్ధి చెందిందా లేదా టీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చెందారా అని ప్రజలు సంశయంలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకుంటే ఈ రోజు మీరు అనుభవిస్తున్న పదవులు ఎక్కడి నుంచి వచ్చేవని, మీ పదవులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షే అని గ్రహించాలన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఉనికిని కాపాడే అవసరం లేదన్నారు. అన్ని కోట్లతో పట్టణంలో చేసిన అభివృద్ధి పనులపై ప్రతీరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి అన్ని అవకతవకలను బయట పెడతామన్నారు. బుధవారం రోజు 60 లక్షల పార్క్‌లో పత్రికా సమావేశం ఏర్పాటుచేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 110 ఎకరాల్లో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఇప్పటికి లబ్ధిదారుల ఎంపిక జరుగలేదు. కాంగ్రెస్ పార్టీ నుంచి తదుపరి పోరాటం దాని పైనే అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిశోర్ నాయక్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాసా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షుడు కదార్ల గంగ నర్సయ్య, మేడంపల్లి సర్పంచ్ రాజునాయక్, సుర్జాపూర్ ఎంపిటిసి జంగిలి శంకర్,మాజీ వైస్ ఎంపిపి తోట సత్యం, మైనార్టీ జిల్లా నాయకులు జహీర్ అహ్మద్, సలీంఖాన్, మడిగెల గంగాధర్, నేత శ్యామ్, షౌకత్ పాషా, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు పొలంపల్లి సచిన్, జహీర్ బై నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ పోలీసుబందోబస్తు మధ్య వెంచర్ల హద్దుల తొలగింపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నిర్మల్ వెళ్లే రహదారి పక్కన లే అవుట్‌లు లేని ఓ వెంచర్‌లో రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ ఆదేశాల మేరకు బుధవారం రోజు భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ హద్దులను తొలగింపు చర్యలు చేపట్టారు. నాగ్‌పూర్ ఫ్యాక్టరీలో ఓ స్థానికేతర ప్రజాప్రతినిధి ఏర్పాటుచేసిన వెంచర్‌కు లే అవుట్‌తో పాటు డిటిసిపి అనుమతులు లేనిది గుర్తించి భైంసా ఆర్డీవో కెవివి రవికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జేసీబీ సాయంతో హద్దులు తొలగించారు. మొత్తం 21 వెంచర్లకు డిటిసిపి అనుమతులు లేవని, ఇప్పటికే 10 వరకు వెంచర్లలో హద్దులు తొలించామన్నారు. ఇందులో తహసిల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి గర్భాలయం పునర్నిర్మాణం కోసం కొలతలు సేకరణ

బాసర,ప్రభాతవార్త :



శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఆదేశాల మేరకు దేవాలయ గర్భాలయం కృష్ణశిలతో పునర్నిర్మాణం కోసం దేవాలయశాఖ డిప్యూటి ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌లు ఆలయంకు వచ్చేసి సర్వే చేసి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈఈ ప్రభాకర్, ఇంచార్జి ఏఈ రామారావు, ఆలయ ఈవో విజయ రామారావు తానా చార్యులు, ప్రవీణ్‌పాఠక్, పీఆర్‌ఓ నారాయణ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మినీస్టేడియంలో దివ్యాంగులకు బస్‌పాస్‌లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా స్థాయిలో దివ్యాంగులకు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో అర్హులైన దివ్యాంగులకు వారి ప్రయాణంలో 50 శాతం రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందజేశారు. ఈ బస్‌పాస్‌లు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో రాయితీ వర్తిస్తుందని క్రీడలు గురువారం కూడా ఉన్నందున ఇదే మినీస్టేడియంలో బస్‌పాస్ మేళా ఉంటుందని డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా పరిషత్ చైర్మెన్ కొరిపెల్లి విజయలక్ష్మి, నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిఓ విజయలక్ష్మి, దివ్యాంగుల అధ్యక్షులు సట్టి సాయన్న, రహీం, క్రాంతి, ఆర్టీసీ సిబ్బంది ఎల్.నర్సయ్య, అందకూర్ శంకర్, పాల్గొన్నారు.

## ఆర్టీసి ప్రయాణమే సురక్షితం

**అవగాహన కల్పించిన కంట్రోలర్ శంకర్‌నాయక్**

పెంబి,ప్రభాతవార్త :



ప్రజలందరూ ఆర్టీసి బస్‌లోనే ప్రయాణించాలని సంస్థను కాపాడాలని ఖానాపూర్ ఆర్టీసి కంట్రోలర్ శంకర్ నాయక్ అన్నారు. నిర్మల్ డిపో మేనేజర్ సాయన్న ఆదేశాల మేరకు పెంబి మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. బస్సులో ప్రయాణం సురక్షితమని విద్యార్థులకు ఉచిత బస్‌పాసులతో పాటు వికలాంగులకు రాయితీ కల్పిస్తున్నారని అన్నారు. ఆర్టీసి బస్సులోనే ప్రజలు ప్రయాణించి సంస్థను లాభాల బాటలో నడిపించాలని కోరారు.

## టీఆర్ఎస్ పార్టీకి ఎంపీపీ రాజీనామా

పెంబి,ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా పెంబి మండల ఎంపిపి భుక్య కవిత గోవింద్ అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సంవత్సర కాలంగా సర్వసభ్య సమావేశం జరగకుండా ఎంపీటీసీలు వ్యతిరేకిస్తు మహిళా ఎంపీపీపై వివక్ష చూపుతున్నారని అన్నారు. ఒకే పార్టీ అయిన అక్రమ కేసులు పెట్టించి ఎమ్మెల్యే ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.




## మూడు రోజులలో అక్రిడేషన్లు అందజేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మూడు రోజులలో అర్హులైన జర్నలిస్టులకు అందరికి అక్రిడేషన్ కార్డులు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ సంబంధిత డిపిఆర్‌వోను ఆదేశించారు. బుధవారం రోజున టీయూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండూరి రవీంధర్, వెంకగారి భూమయ్య, సహాయ కార్యదర్శి సట్ల హన్మాండ్లు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిశారు. కమిటీ సమఆవేశం జరిగి దాదాపు నెలరోజులు గడుస్తున్నా అక్రిడేషన్ కార్డులు అందజేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ మూడు రోజులలో అక్రిడేషన్ కార్డులు అందజేయాలని డిపిఆర్‌వోను ఆదేశించారు. ఇందులో జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో నఖిలీ నోట్ల కలకలం

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జల్లా ఖానాపూర్ పట్టణంలో రెండు వందల రూపాయల నఖిలీ నోట్ల చలామణి కలకలం రేపింది. బుధవారం పట్టణంలోని మదిన పాల కేంద్రంలో రఎండు, ఓ రెగ్జిన్ వర్క్‌షాపులో మరో నఖిలీ నోటు బయటపడింది. ఒకే నంబర్ 4కెఎస్ 249393 గల రెండు వందల రూపాయల మూడు నోట్లు లభ్యమయ్యాయి. వ్యాపారులు కౌంటర్‌లో ఉన్న రూపాయలను లెక్క చూసుకోగా రెండువందల నోటుపై అనుమానం వచ్చి అసలు నోటుకు, నఖిలీ నోటుకు తేడా గమనించారు. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు షాపువద్దకు చేరుకుని విచారణ చేస్తున్నారు. ఈ రెండు వందల రూపాయలు ఎవరు ఇచ్చారో తెలియదని వ్యాపారులు తెలిపారు. పట్టణంలో నఖిలీ నోట్లు చలామణి అవుతున్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నిధుల కొరత కారణంగా సర్పంచ్‌ల గైర్హాజరు

బాసర,ప్రభాతవార్త :

బాసర మండల సర్వసభ్య సమావేశం 11 గంటలకు ప్రారంభించాల్సి ఉండగా 12 గంటలకు ప్రారంభమైంది. మండల పరిషత్ అధ్యక్షుడు సునిత అధ్యక్షతన ప్రారంభమైన సమావేశానికి బాసర కిర్గుల్ కె సర్పంచ్ మినహా వివిధ గ్రామాల సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు. సుమారు గంట పాటు వేచి ఉన్నారు. తర్వాత ఎంపిడిఓ నాగనాథ్ సమావేశం ప్రారంభించారు. మిషన్ భగీరథ పనుల సర్వేక్షణలోంపై బాసర సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

**- లాటరీ పద్దతి ద్వారా ఇళ్ల పంపిణీ**

**- లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**- అత్యంత పకడ్బందీగా వెరిఫికేషన్ నిర్వహించాలి**

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో పూర్తిగా పారదర్శకత పాటించడం జరిగిందని, ఎవరూ కూడా ఇండ్ల మంజూరీలో దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. ఎవరైనా లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. బుధవారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో నిర్వహించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీపై అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ మాట్లాడుతూ ప్రతీ ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను పరిశీలించి విచారణ జరిపిన తర్వాతనే అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇలా మూడు దఫాలుగా గృహాలను సందర్శించి వారి వివరాలను సేకరించడం జరిగిందని, అర్హుల జాబితాను రెండు మూడు దఫాలుగా వెరిఫై చేసిన తర్వాతనే అర్హులైన జాబితాను తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్‌కు పంపించడం జరిగిందని, వారి ద్వారా వెరిఫికేషన్‌లో 1726 మంది అర్హత గలవారని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 25వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు లాటరీ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా బంగల్‌పేట్, నాగనాయిపేట్‌లలో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను శుక్రవారం స్థానిక తిరుమల గార్డెన్, దివ్యాగార్డెన్, రాజరాజేశ్వర గార్డెన్‌లో లబ్ధిదారులకు లాటరీ పద్దతి ద్వారా ఇళ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. బంగల్‌పేట్, నాగనాయిపేట్‌లలో మొత్తం 34 వార్డులలో 1248 ఇళ్లను అర్హులైన వారికి కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌వో సుభాష్ చందర్, డిసివో శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ గురుకులాల జోనల్ స్థాయి వైజ్ఞానిక 3 రోజుల ప్రదర్శన

### - ప్రారంభించనున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే

**దుర్గం చిన్నయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే దిశగా వైజ్ఞానిక ప్రదర్శనలను రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 24 నుండి 26 వరకు నాలుగు వేదికల్లో నిర్వహిస్తుంది. అందులో భాగంగా జోన్ 1 జోనల్ స్థాయి సైన్స్ ఫేర్ - 2022 ను 3 రోజులపాటు తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల బెల్లంపల్లిలో నిర్వహిస్తున్నట్లు సంక్షేమ గురుకులాల ఆదిలాబాద్ రీజియన్ ఆర్‌సిఓ కొప్పుల స్వరూపరాణి తెలిపారు. బుధవారం బెల్లంపల్లి బాలికల గురుకులంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక ప్రిన్సిపల్ ఎస్.స్వరూప బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ ఐనాల సైదులు, కాసిపేట ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్‌లతో కలిసి మాట్లాతుతూ... ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్ నుండి విద్యార్థులు ఈ సైన్స్ ఫెయిర్‌లో తమ ప్రదర్శనలను ప్రదర్శిస్తారన్నారు. ఈ 4 ఉమ్మడి జిల్లాలలోని 10 జిల్లాలు, 59 గురుకులాల నుండి ప్రతి గురుకులానికి రెండు ప్రదర్శనల చొప్పున మొత్తం 118 ప్రదర్శనలతో ఈ సైన్స్ జరుగుతుందన్నారు. మొత్తంగా 236 మంది విద్యార్థులు 118 మంది గైడ్ టీచర్స్ ఈ సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొంటారని ఆమె వెల్లడించారు. అదే విధంగా ఈ సైన్స్‌ఫెయిర్‌లో 5 అంశాలపై విద్యార్థులు తమ ప్రదర్శనను తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రథమ స్థానం పొందిన 5 ప్రదర్శనలను రాష్ట్రస్థాయికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌సిఓతో పాటు ఏఆర్‌సిఓ కోటి చింతల మహేశ్వరరావు, మంచిర్యాల జిల్లా డిసిఓ రామాల బాసభాస్కర్, బాలుర సీఓఈ ప్రిన్సిపల్ ఐనాల సైదులు, కాసిపేట ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్, స్థానిక ప్రిన్సిపల్ ఎస్. స్వరూప, వైస్ ప్రిన్సిపల్ స్వరూప, సీనియర్ ఉపాధ్యాయులు దశరథరాం, పరమేశ్వరి, స్వప్న, అపర్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

### మండల వ్యవసాయాధికారి రామకృష్ణ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట, మోసం, వంజిరి గ్రామాలలో పర్యటించి రైతులకు యాసంగి సీజన్‌పై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని మరో 15 రోజుల్లో యాసంగి పనులు మొదలవుతాయని అన్నారు. వరి కోత తర్వాత రైతులు కొయ్యలతో పాటు గడ్డిని కాల్చడం చేస్తుంటారని దీని వలన మిత్ర పురుగులు, సూక్ష్మజీవులు చనిపోతాయని అలాగే కుండా రైతులు పొలంలో కలియ దున్నడం వల్ల భూసారం పెరుగుతుందని తెలిపారు. గడ్డిని కల్చినట్లయితే క్రిమికీటకాలు నశించడమే కాక భూసారం తగ్గిపోతుందని, గడ్డిని కలియ దున్నితే సేంద్రీయ ఎరువుగా ఉయపోయోగపడుతుందన్నారు. పంటలకు అవసరమైన ఖనిజలవణాలు దెబ్బతింటాయని, ఒక్కసారి కల్చితే వ్యవసాయం 20 ఏళ్ల వెనుకబడినట్టేనని, కాల్చడంతో వ్యవసాయానికి నష్టం జరుగుతుందని , మట్టిలో కోట్ల సూక్ష్మజీవులు ఉంటాయని ఇందులో పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు కూడా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో అటవీ అధికారుల నిరసన ర్యాలీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయలు దాడిచేసి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావును హత్య చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బెల్లంపల్లి పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ రైల్వేస్టేషన్, కాల్టెక్స్, ఏఎంసీ, కాంటా చౌరస్తా మీదుగా మెయిన్ బజార్ నుండి ఎఫ్‌డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కుషనపల్లి రేంజ్ అదికారి గోవింద్ చంద్ సర్దార్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో రేంజ్ అధికారి శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు సమీపంలో ఎర్రబోడులో ప్లాంటేషన్‌లో గుత్తికోయలను పశువులు మేపవద్దన్నందుకు వారు కక్షగట్టి ఆయనపై కొడవళ్ళతో దాడిచేసి హత్య చేయడం గర్హనీయమన్నారు. దాడిచేసిన వారిని ప్రభుత్వం తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ తర్వాత అటవీ అధికారులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు కె. గౌరి శంకర్, బి.ప్రవీణ్ నాయక్, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు వి.ప్రభాకర్‌రావు, అటవీశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మాల మహానాడు జిల్లా మరియు పట్టణ కమిటీ ఎన్నిక

బెల్లంపల్లి, ప్రభాతవార్త :



బెల్లంపల్లి పట్టణంలో మాల కులాన్ని బలోపేతం చేయడానికి కులస్థులను ఏకతాటి మీద తేవడానికి కుల సంఘంలో ఎలాంటి సమస్యలు ఉన్న చర్చించడానికి బెల్లంపల్లి పట్టణ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గాడమాండ్ల చెన్నయ్య ఆదేశాల మేరకు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పోచంపల్లి, హరికృష్ణ జిల్లా మరియు పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు గాదార రాజేశం, పట్టణ అధ్యక్షులు గాజాగెటి రాజలింగు, సుద్దాల కనకయ్య, పట్టణ సలహాదారులు గాజేటి రాజలింగు, సింగరావు, పీతంబార్, పట్టణ ఉపాద్యక్షులుగా మారేది శ్రీనివాస్ జిల్లా ఉపాద్యక్షులుగా పాముల రిజలింగు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సామర్ల, నరేష్, జిల్లా కార్యదర్శిగా నిచ్చెకోలా దశరథం, జిల్లా గౌరవ అధ్యక్షులుగా బడికల స్వాములు, బెల్లంపల్లి పట్టణ సలహాదారులుగా ఎరుకల మధునయ్య, దొంతుమల్ల పోశం, నంది కొమురయ్య, పట్టణ కార్యదర్శిగా మొగురం, తిరుపతి కార్యవర్గ సభ్యులుగా బావండ్లపల్లి, జలపతి, కనకం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు

దహెగాం,ప్రభాతవార్త :

దహెగాం మండలం కుంచవెల్లి గ్రామంలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో సత్యసాయి బాబా 97వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం భజన కార్యక్రమం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఆలయ కమిటి బృందం సభ్యులు కేక్‌కట్ చేశారు. అనంతరం సత్యసాయి బాబా జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, ఆలయ భజన బృందం నికాడి మహేష్, ఏలేశ్వరం శ్యాంరావు, బోయినపల్లి సాయి, స్వామి,లక్ష్మి నారాయణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త

# గౌడ కులస్థులకు సీఎం కేసిఆర్ పెద్దపీఠ

ముథోల్,ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కేసిఆర్ గౌడ కులస్థులకు పెద్ద పీఠ వేశారని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ముథోల్ మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలీద్, మండల రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు రమేష్, కిష్టయ్య, కన్నోల్ల రవికుమార్, మరిభా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసిల గైర్హాజరు

### రద్దైన సర్వసభ్య సమావేశం

పెంబి,ప్రభాతవార్త :



పెంబి మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపిటిసిల గైర్హాజరుతో రద్దు చేస్తున్నట్లు ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలో ముగ్గురు ఎంపిటిసిలు, ఒక ఎంపిపి ఉండగా ఎంపిపి మాత్రమే హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.

**ఆగ్రహం వ్యక్తం చేసిన జడ్పిటిసి**

సర్వసభ్య సమావేశం వాయిదాపై జడ్పిటిసి జానకి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి మండల సర్వసభ్య సమావేశం జరగకుండా గైర్హాజరవుతున్న ఎంపిటిసిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను చర్చించి తీర్మాణాలు చేసే సమావేశానికి ఎంపిటిసిలు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. మండలంలోని పలు గ్రామాలలో తాగడానికి నీరు లేక త్రీపేజ్ కరెంటు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీధర్, వివిధశాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఏటీఏ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

జైనూర్,ప్రభాతవార్త :



ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం కొన సాగుతుంది. రాష్ట్ర వ్యాప్త సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం జైనూర్ మండలం లోని కేజీబివి, సిర్పూర్(యు) మండలంలోని కొహినూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్నాక భీంరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసి ఉపాధ్యాయుల ద్వారా సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మడావి మనోహర్, మడావి శ్రీనివాస్, వెడ్మ చిన్ను,ఆదివాసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సీఐటియూ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటియూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ తెలిపారు. డిసెంబర్ 3న జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే మహాసభలకు జిల్లాలోని కార్మికులు ఆశాలు, అంగన్‌వాడీలు, ఎండిఎం వర్కర్లతో పాటు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## జీవో నెం.3ను చట్టం చేయాలి

కౌటాల,(ప్రభాతవార్త :



జీవో నెం.3ను చట్టం చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల తిరుపతి అన్నారు. బుధవారం కౌటాల మండలంలోని ఆశ్రమోన్నత పాఠశాల మొగడ్‌దగడ్‌లో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెం.3ను చట్టం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ట్రైబల్ అడ్వైజర్ కమిటీలో తీర్మాణం చేయాలని అన్నారు. జీవో నెం.317లో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్‌లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వైజర్ గోడం నానాజీ, మండల అధ్యక్షుడు మడావి పోచాని, ప్రధాన కార్యదర్శి పెందూర్ అశోక్, జిల్లా నాయకులు నైతం సాయినాథ్, గోడం విజయ్, ఎర్మ మధూకర్,ఆదివాసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోడు భూములకు గ్రామసభలకు పోలీసుల బందోబస్తు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :



పోడు భూముల గ్రామసభలకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట అటవీ అధికారులు నిరసన తెలిపిన నేపథ్యంలో కలెక్టర్‌కు అటవీ అధికారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు భూములకు సంబంధించి జిల్లాలో గ్రామసభల నిర్వహణకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు అటవీ అధికారులకు భరోసా కల్పించారు. దీని కోసం జిల్లా ఎస్పితో పాటు ఇతర అధికారులతో సమావేశం నిర్వహించినట్లు వివరించారు. ఎఫ్ఆర్‌ఓ శ్రీనివాస్‌రావు హత్యకు గురికావడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పోడు భూములకు సంబంధించిన విషయాలను గ్రామ సభల్లో వెల్లడించకూడదని గ్రామసభ తుది తీర్పు ఇచ్చేది కాదని వెల్లడించారు. అధికారులకు ఉన్న అభ్యంతరాలు సబ్‌డివిజన్ స్థాయి కమిటికి వ్రాత పూర్వకంగా అందించాలని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో అధికారులు చేసిన సర్వేను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి దినేష్‌కుమార్, టీఎన్‌జీవీఓ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోచయ్య, రాజశేఖర్,ఎఫ్ఆర్ఓలు, యూనియన్ సభ్యులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి సన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త :



శ్రీసత్యసాయి 97వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ముద్దేనాహల్లి ఆధ్వర్యంలో అల్పాహారం అందిస్తున్న గాంధీనగర్, చారిగాం, ఆరెగూడ ప్రాథమిక పాఠశాలల్లో సత్యసాయి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్‌కట్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కేక్, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు తరపున బట్టు మల్లేశం, రఘువీర్ సింగ్, మురళి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సీఓపై దాడిని ఖండిస్తున్నాం

### టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతికుమారి

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త :




ఆర్సీఓపై దాడిని ఖండిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి అన్నారు. బుధవారం కాగజ్‌నగర్‌లోని మహాత్మ జ్యోతిబాపులే బాలుర పాఠశాలలో నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బీసి సంక్షేమ గురుకుల విద్యా సంస్థల ఉమ్మడి మహాబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి రిజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఆర్సిఓ), నాగర్ కర్నూలు ఎంజెపి బీసి సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డిపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి దాడి చేయడంపై కుమ్రం భీం కమిటి, టీఎస్ యూటీఎఫ్ ఎంజెపి గురుకుల ఉపాధ్యాయుల విభాగం జిల్లా కమిటి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటి కన్వీనర్ వినోద్, కో కన్వీనర్ నందా, తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ రాష్ట్ర 22వ మహాసభను విజయవంతం చేయండి

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర 22వ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు పోరాటాలకు సన్నద్ధం చేయడానికి, వారికి రాజకీయ, సామాజిక ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించడానికి డిసెంబర్ 1,2,3వ తేదీలలో నిజామాబాద్‌లో పీడీఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభకు కుమ్రం భీం జిల్లా నలు మూలల నుండి విద్యార్థులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి బొరే కళ్యాణ్, జిల్లా కమిటి సభ్యులు దుర్గం అజయ్, రాజేశ్వరి, తరుణ్, పూజిత, గణేష్, కళ్యాణ్, లక్ష్మణ్, రమాకాంత్, మాయ, శైలజ,మానస, గౌతమి, గాయత్రి రమావాణి, కళాశాల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సగం సగం, పరేషాన్ రెండవ సగంలో

# అధికారుల చేతివాటం...!

- ఇదేంటని ప్రశ్నిస్తే అంతా మా ఇష్టం అన్నట్లుగా ప్రవర్తిస్తున్న కిందిస్థాయి అధికారులు
- ఉన్నతాధికారుల ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్న గ్రామ కార్యదర్శులు
- లబోదిబోమంటున్న లబ్ధిదారులు

జమ్మికుంట, (ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం, సిఎం కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం దళిత సాధికారత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం " దళిత బంధు పథకం ". ఈ పథకం ప్రయోగాత్మకంగా హుజురా బాద్ ఉప ఎన్నిక సమయంలో సిఎం కేసీఆర్ హుజురాబాద్ మండలంలోని ఇందిరా నగర్ సభలో పునాదులు వేశారు. హుజురాబాద్‌లో అత్యధికంగా ఉన్న దళిత ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ప్రవేశపెట్టిన పథకం దళిత బంధు పథకం అని ప్రజల నానుడి. హుజురాబాద్ నియోజకవర్గంలో దాదాపు 20వేల దళిత కుటుంబాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఈ పథకం పూర్తి స్థాయిలో అమలు కావాలంటే దాదాపు 2వేల కోట్లు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం ఉప ఎన్నికలలో ఓడిపోయిన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి దళిత కుటుంబం అకౌంట్‌లో 9 లక్షల 90వేల రూపాయలు వేసింది. ఇక్కడి వరకు అంతా సవ్యంగానే ఉన్న పథకం గ్రౌండింగ్ చేయడంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**- వ్యాపారాలపై అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం...**

వ్యాపారాల పరంగా దళిత సామాజిక వర్గాల ఆర్థిక పరిస్థితుల వల్ల పెద్దగా పట్టించుకునే వారు చాలా తక్కువ. వందలో 80 శాతం దళిత వర్గాల ప్రజలు మేస్త్రీ, డ్రైవింగ్, వ్యవసాయ కూలీలు, పెయింటింగ్, మిల్లుల్లో గుమస్తా, షాపుల్లో గుమస్తా పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారే ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన దళిత బంధు డబ్బులను ఏ విధమైన వ్యాపారంలో పెట్టాలో అర్థం కాక డ్రైవింగ్ వృత్తిలో ఉన్నవాళ్ల వాహనాలను, పెయింటింగ్ వృత్తిలో ఉన్నవాళ్ళు పెయింటింగ్ షాపులు, సెంట్రింగ్, వారి వారి అనుభవాన్ని బట్టి వివిధ షాపులను పెట్టుకోవడానికి సుముకత చూపారు.

**- రెండవ విడత డబ్బుల చెల్లింపులో చేతివాటం ప్రదర్శిస్తున్న అధికారులు....**

హార్వెస్టర్లు, జేసిబిలు, ట్రాక్టర్లు మొదలగు యంత్రాలకు మొదటి విడతలో పూర్తిస్థాయి బిల్లులు మంజూరు చేసిన అధికారులు, పాల డైరీ, కిరాణా షాపులు సెంట్రింగ్ వంటి దిగువ శ్రేణి యూనిట్లకు సగం సగం బిల్లులను మంజూరు చేసి రెండవ విడతలో మిగతా సగం మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో దళిత బంధు లబ్దిదారులు సంశయం వ్యక్తం చేశారు. రెండవ విడత సమయం ఆసన్నం కావడంతో గ్రామస్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు వారి వారి చేతివాటానికి పదును పెడుతూ లబ్ధిదారులను జలగల పిక్కుతింటున్న వైనం విస్మయానికి గురిచేస్తుంది. తాజాగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన కొంత మంది లబ్దిదారులు పాల డైరీ, కిరాణా షాపులు, సెంట్రింగ్ మొదలగు యూనిట్లను రెండవ విడత దరఖాస్తులను అధికారులకు అప్పజెప్పే సమయంలో లబ్దిదారులు అన్ని సరైన బిల్లులను, పత్రాలను సదరు ఆఫీసర్ల దగ్గరికి తీసుకువెళ్లిన తర్వాత వాటిని పరిశీలించిన అధికారులు అన్ని సక్రమంగా ఉన్న అధికారుల చేయి తడిపితేనే ఫైలు ముందుకు కదులుతుందని, దళిత బంధు లబ్దిదారులకు గ్రామస్థాయి అధికారులు హుకుం జారీ చేయడం పై బాహాటంగానే పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లబ్దిదారులు.....**

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన లబ్దిదారులైన రాచపల్లి సదానందం, రాచపల్లి లక్ష్మి, తల్లి కుమారుడు కలిసి అధికారుల గ్రామస్థాయి అధికారులు పెట్టే ఇబ్బందులకు తట్టుకోలేక బుధవారం జిల్లా కలెక్టర్ ఆఫీ. కర్ణన్‌కు ఫిర్యాదు చేసి తమ గోడు వెళ్ళబుచుకున్నారు. మాలాగే ఎంతో మంది నిరుపేదలైన దళిత బిడ్డలు గ్రామస్థాయి అధికారులు పెట్టే ఇబ్బందులను తట్టుకోలేక ఎవరు చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారని కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చేతివాటం ప్రదర్శిస్తున్న కిందిస్థాయి అధికారులపై తగు చర్యలు చేపట్టి దళిత బంధు పథకాన్ని సక్రమంగా అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలని పలువురు దళిత బిడ్డలు ప్రాధయపడుతున్నారు.

# యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు అడుగులు వేయాలి





మొదటి పేజీ తరువాయి...

బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా పరిశ్రమల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకము అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ... సొంత వ్యాపారాలు చేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలనుకునే వారికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం గొప్ప వరమని తెలిపారు. వ్యాపార రంగంలో నిలదొక్కుకోవాలనే ఆశ ఉన్నంత మాత్రన సరిపోదని, వ్యాపారంను ఇష్టపడి, కష్టపడి పని చేస్తే ప్రతి ఒక్కరు రాణిస్తున్నారని తెలిపారు. సరికొత్త ఆలోచనలు ఉండి కష్టపడేతత్వం ఉన్నవారు గొప్ప వ్యాపారస్థులుగా ఎదుగుతారని అన్నారు. జిల్లాలో ప్రతిభకు, అవకాశాలకు ఏ మాత్రం కొదవలేదని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందే ఆర్థిక సహకారంతో సరైన చోట, సరైన విధంగా పెట్టుబడి పెట్టి అనుకున్న లక్ష్యాలను చేరుకున్న వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో రైస్ మిల్లులు, వరి ఉత్పత్తి, విత్తన పరిశ్రమ, గ్రానైట్ క్వారీ, ఇంటి నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు. వ్యాపారం అనేది కొద్దిమందికి, కొన్ని సామాజిక వర్గాలకు చెందిందనే నానుడి నిజం కాదన్నారు. సరిగ్గా ఆలోచించి సరైన చోట పెట్టుబడి పెట్టే వారేవరైన సరే వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకం ద్వారా దినసరి కూలీలుగా, వర్కర్లుగా ఉన్నవారు నేడు గొప్ప వ్యాపారస్థులుగా అభివృద్ధి చెందారని అన్నారు.

దళితబంధు పథకం ఫలితంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో 500 జెసిబిలు, 600 హార్వెస్టర్లు, రెండు వేల కార్లు, రెండు వేల ట్రాక్టర్లు, వెయ్యికి పైచిలుకు కిరాణం దుకాణాలు, 500 ఫోటో స్టూడియోలు నెలకొల్పుకొని స్వంత పావులతో దళితులు ఆర్థిక పురోగతిని సాధించారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అనంతరం జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని తెలిపారు. 20 లక్షల నుంచి 50 లక్షల వరకు పెట్టుబడి గల సేవావరమైన యూనిట్లు ఈ పథకం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దిదారుల వయస్సు 18 సంవత్సరాలు పైబడి ఉండాలని అదేవిధంగా 5,10 లక్షల పైన ఉత్పత్తి యూనిట్ స్థాపించే వారు కనీసం 8వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి సంక్షేమాధికారి రాజమనోహర్, జిల్లా ఉద్యావన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శా అధికారి శ్రీధర్, నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డీనేటర్ రాంబాబు, ఎల్డియం అంజనేయులు, డిడియం నాబార్డు మనోహర్, ఇతర శాఖల అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## వైభవంగా అనంత దీపోత్సవం



**ధర్మపురి, ప్రభాతవార్త :** కార్తీకమాసం ముగింపు సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నది ఒడ్డున బుధవారం అనంత దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళలో గోదావరి తీరాన అర్చకులు, వేద పండితులు గోదావరి మాతకు పూజలు నిర్వహించారు. అంతకుముందు గోదావరి ఒడ్డున గల మెట్లపైన దీపాలు ఏర్పాటు చేయగా, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించారు. గోదావరి తీరమంతా దీపాల వెలుగులో కాంతివంతంగా మారింది. అనేకమంది భక్తులు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ధర్మపురిని సందర్శించిన మంత్రి కొప్పుల



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం సందర్శించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు గురువారం ధర్మపురిలో పర్యటించనున్నందున మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటనుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన డయాలిసిస్ కేంద్రం, ఆక్సిజన్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బుగ్గారం జడ్పీటిసి సభ్యుడు బాదినేని రాజేందర్, టిఆర్ఎస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో ఇబ్బందులను తొలగిస్తాం

- జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు

**చందుర్తి, ప్రభాతవార్త :** రైతులు పండించిన ధాన్యం తరలింపులో రవాణా విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరిస్తామని జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరికృష్ణలు అన్నారు. సింగిల్విండో కార్యాలయంలో వరిధాన్యం కొనుగోలు విషయంలో ట్రాన్స్‌పోర్టులో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని పాలకవర్గం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులు చందుర్తికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు ధాన్యం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. లోడు చేసి పంపిన లారీలు మూడు రోజుల వరకు రైస్ మిల్లుల్లో దిగుమతి కావడం లేదన్నారు. సింగిల్విండోకు కేటాయించిన 12 లారీలలో ఒకరోజు వెళ్తే మూడు రోజుల వరకు తిరిగి రావడం లేదని తెలిపారు. 13 గ్రామాల ధాన్యాన్ని తరలించడంలో ఇబ్బంది జరుగుతుందని, రైస్ మిల్లుల్లో ధాన్యం దించడం తొందరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సింగిల్విండోకు ధాన్యాన్ని తరలించేందుకు 15 లారీలను సమకూర్చాలని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షులు పుల్కం మోహన్, సింగిల్విండో డైరెక్టర్లు చింతపంటి రామస్వామి, మొగిలి రవి, గుడిసె రమేష్, పుల్కం లచ్చయ్య, నాగం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నగరం శంకర్ పాల్గొన్నారు.



# దివ్యాంగుల సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

- దివ్యాంగులకు అండగా ప్రభుత్వం ఉంటుంది - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికై ఎంతగానో కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవం జగిత్యాలలోని వివేకానంద మినీ స్టేడియంలో





అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మహిళ శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు జిల్లా స్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది, జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో మొన్ననే జిల్లాలోని దివ్యంగా సోదరులు స్కూటీలు అందించడం జరిగింది అని తెలిపారు. దివ్యాంగులు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వారికి ఈఆర్ఎస్,ఎయిడ్స్ అండ్ అప్లిలెన్స్,మ్యారేజ్ ప్రోత్సాహకాలు అందిస్తుంది అని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్,ఆటల పోటీల వివరాలు,క్రీడాకారుల వివరాలు వెల్లడించారు. జిల్లా దివ్యాంగుల క్రీడా పోటీలకు వికలాంగుల సంక్షేమ శాఖ నుండి ప్రత్యేక ఉపాధ్యాయుడు ఉల్లోజు రమేష్ హాజరై,కార్యక్రమ వివరాలు హైదరాబాద్ డైరెక్టర్ కార్యాలయానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర కమిటీ సభ్యులు బండి సత్యం,జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ప్రవీణ్,విజాక్ జిల్లా కన్వీనర్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

# మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు అండగా పోలీసు శాఖ

- రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు అండగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ఉంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రామగుండం కమీషనరేట్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఎం.సత్తయ్య గుండెపోటుతో మరణించగా, ఆయన భార్య ప్రేమలతకు భద్రత ఎక్స్‌గ్రేషియా నుంచి 7,93,545 రూపాయల చెక్‌ను సిపి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సిపి అడిగి తెలుసుకోవడంతోపాటు వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు



బోర్లకుంట పోచలింగం, సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిసి శ్రావణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరామ్ తదితరులున్నారు.